REGD. No. RNI. 18 ESTD 1930 7.6.1991 శుక్రవారం రూ. 1.50 లు

జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక: 28 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

చెన్నారెడ్డి ఇంట్లో సందడి

ఎన్నికల తర్వాత అసమ్మతి కుంపటి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి కుర్చీక్రింద గోతులు త్రవ్వడానికి, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పావులను చేరపట్టుకొని సిద్ధంగావున్నారని విశ్వసనీయ సమాచారం. పదవి ఊడినప్పటినుంచి, పదవి విప్పకుండా భగవాన్ సత్యసాయి నామస్మరణంతో కాలక్షేపం చేస్తుండిన డాక్టర్ చెన్నారెడ్డిగారు, రాజీవ్ హత్యవార్త వినగానే క్రియాశీల రాజకీయాలలోకి అమాంతం ఎగిరి దూకారు. మద్రాసునుంచి రాజీవ్ భౌతికకాయం బయల్దేరేముందే - చెన్నారెడ్డి ఎక్కిన విమానం ఢిల్లీలో వాలింది. వారం రోజులపాటు అక్కడే తిష్టవేసి, జాతీయ రాజకీయ పరిణామాలను బహుజాగ్రత్తగా అధ్యయనంచేసి తిరిగివచ్చారు. హైదరాబాద్ చేరగానే శ్రీ పి.వి. నరసింహారావును సమర్థిస్తూ ఒక ప్రకటనచేశారు. నిజానికి రాజకీయాలలో శ్రీ పి.వి. పొడే గిట్టనివ్యక్తి డాక్టర్ చెన్నారెడ్డి; కాని, అవసరం అయినందున ఆ ప్రకటన చేయించింది.

ముఖ్యమంత్రిగా వచ్చిన ఏకగ్రీవుకు గురై, పిడ్జర్జం పాలనలో పార్టీని అస్తవ్యస్తంచేసి, తెరమరుగైపోయిన వ్యక్తి జాతీయ రాజకీయాల ముసుగులో రంగప్రవేశం చేయడం విడ్డూరమైన విషయం. పార్లమెంట్ ఎన్నికలలో తన స్వంత నియోజకవర్గంలోకూడా ప్రచారానికివెళ్ళని పెద్దమనిషి, రాజీవ్ హత్యతో ఉత్సాహం కొనితెచ్చుకొని పనిచేస్తున్నారు.

డాక్టర్‌సాబ్ పునరాగమనం ఆయన వర్గీయులకూ ఎక్కడలేని ఉత్సాహం తెచ్చిపెట్టింది. అనుచరగణమంతా ఇప్పుడు తార్నాక చేరుకుంటున్నారు. రాజకీయ చర్చలు, తదనంతర వ్యూహాలకు ఆలోచనలు సాగుతున్నాయి. నిన్న మొన్నటిదాకా చడీచప్పుడు లేకుండా వుండిన చెన్నారెడ్డి ఇల్లు, ఇప్పుడుఎంతోసందడిగాకనిపిస్తోంది. మాజీ మంత్రులు శ్రీ కె రోశయ్య, శ్రీ హరిరామజోగయ్య, శ్రీ షబ్బీర్ అలి, ప్రస్తుతమంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్ అమిత హుషారుగా కన్పిస్తున్నారు. రాజధానికి

> **హైదరాబాదు వార్తా కథనం**

రాజీవ్ స్మృతులు తెచ్చినరోజు, చెన్నారెడ్డి కూడా విమానాశ్రయానికి వచ్చారు. కుడి ఎడమల ఆయన కుమారులు కూడా వున్నారు.

జాతీయస్థాయి రాజకీయాలు, రాష్ట్రంలో జనార్దనరెడ్డి ప్రభుత్వంపట్ల తమవైఖరి చర్చించుకోడానికి చెన్నారెడ్డిగారు తార్నాకలో ఒక రహస్య సమావేశం ఏర్పాటుచేశారు. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు సుమారు 10 మంది ఈ సమావేశానికి హాజరైనారట. ఎన్నికలు ముగియగానే జనార్దనరెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగురవేయాలని, ఈలోగా ఎక్కువమంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకోవాలని ఆ సమావేశంలో నిర్ణయించినట్లు విశ్వసనీయవార్త.

జనార్దనరెడ్డిగారితో సన్నిహితంగా వున్న మరొక రాష్ట్రనాయకుడు సైతం ఎన్నికలతర్వాత తమవైఖరి పునరాలోచించుకోవాలనే ధోరణిలో వున్నట్లు చెప్తున్నారు.

పరిపాలనాదక్షతలో, రాజకీయ చతురతలో అసామాన్య ప్రతిభాపాటవాలు ప్రదర్శించి, ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడుపుతున్నప్పటికీ, ఎమ్మెల్యేల గొంతెమ్మకోర్కెలు తీర్చడానికి నిరాకరించడంవల్లనే ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డిపట్ల ఈ అసమ్మతి కుంపటి రాజుకుంటున్నది. అధికారులకు ఇచ్చే విలువ తమకివ్వడంలేదన్నది ఇటు ఎమ్మెల్యేలు, అటు మంత్రులు కలిసి చేస్తున్న ప్రధాన ఆరోపణ. చెన్నారెడ్డి హయాంలో ట్రాన్స్‌ఫర్లు, ఊస్టింగ్‌లు, పోస్టింగ్‌లద్వారా అర్జన కలవాటుపడిన కొందరు శాసన సభ్యులకు ఈపరిస్థితి మింగుడుపడడంలేదు. మంత్రివర్గ విస్తరణ నిరవధికంగావాయిదాపడడం సైతం పదవులాశిస్తుండిన ఎమ్మెల్యేల తీనుకకు కారణం. ఈ పరిస్థితులలో చెన్నారెడ్డి ఊత దొరకడంతో వారు బహిరంగంగా నోరు విప్పుతున్నారు.

ఎన్నికలతర్వాత కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ స్వరూప స్వభావాలనుబట్టి రాష్ట్రంలో అసమ్మతియుల కార్యకలాపాలు ఆధారపడివుంటాయి. రాజీవ్‌గాంధీ మరణంతో 'అధిష్ఠానవర్గం' అస్థిర్యమే

—కొరవ 10 పేజీలో

పినాకి శరం

అంత త్యాగమా

అంటారా?

[illegible] ... నేనే వింటున్నాను!

[illegible]

[illegible]

[illegible] ... అంతే!

[illegible]

[illegible]

[illegible] ... అంతే!

—కొరవ 10వ పేజీలో

ఉత్తరక్రియలు

నా ధర్మపత్ని

నలమోలు సరోజినమ్మ

(టీచర్-ఆర్ ఎన్ ఆర్.ఎమ్. హైస్కూలు, నెల్లూరు)



3-6-91 తేది సోమవారం స్వర్గస్తురాలైనది.

ఆమె ఆత్మకు భగవంతుని సన్నిధిలో

చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ—

పెద్ద కర్మ

13-6-91 తేది గురువారం ఉదయం 10 గంటలకు

నెల్లూరు స్టోన్ హౌస్ పేట సాలెవీధి డోర్ నం. 6/385

నా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాను

నలమోలు గోపాలకృష్ణయ్య

సీనియర్ జర్నలిస్టు

కుమారులు — కోడళ్ళు : రాజేంద్రప్రసాద్-రాజేశ్వరి. దినకర్-జ్యోత్స్న
హేమచంద్ర, మురళీమోహన్

మనుమడు : జతిన్ మనుమరాలు : మంజూష

జమీన్‌రైతు

తాకట్టులో దేశం

అప్పులభారం తగ్గించుకోవడానికి, రుణదాతల దగ్గర పరువు కాపాడుకోవడానికి భారతప్రభుత్వం తనదగ్గరున్న బంగారు నిల్వలలో ఇరవై టన్నులు జ్యూరిచ్ బ్యాంక్‌కు తాకట్టుపెట్టి 400 కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకున్నది. అప్పిచ్చిన సంస్థల ఒత్తిడి తట్టుకోలేక, స్వతహాగా నిధులు సమీకరించుకోలేక సతమతమయ్యే పరిస్థితులలో చంద్రశేఖర్ ప్రభుత్వానికి తోచిన ఏకైక తరుణోపాయం - ఈ తాకట్టు.

స్మగ్లర్లనుంచి స్వాధీనంచేసుకున్న బంగారు నిల్వలలో ఇరవై టన్నులను అమ్మినట్లు ప్రకటించినప్పటికీ, ఈ వ్యవహారం నడిపిన స్టేట్‌బ్యాంక్‌కు, జ్యూరిచ్ సంస్థకు కుదిరిన అగ్రిమెంట్ పరికిస్తే ఇది తాకట్టుతప్ప వేరేమీకాదని అర్థమౌతుంది. అమ్మిన ఆరునెలలలోపల వడ్డీచెల్లించి తిరిగి బంగారు కొనుక్కునే షరతుపైన ఈ వ్యవహారం నడిపారు.

బంగారు తాకట్టుపెట్టడమనేది వ్యక్తికైనా, కుటుంబానికైనా, ప్రభుత్వానికైనా అప్పుల ఊబినుంచి బయటపడడానికి చిట్టచివరి అవకాశంగా భావిస్తారు. పేరు, పరపతిమీద అప్పు పుట్టించలేని దుస్థితిలో మాత్రమే నగలు హామీగాపెట్టి అప్పుతెచ్చేది. 80 కోట్ల మంది ప్రజలకు బాధ్యతవహించే ఒక ప్రభుత్వం అప్పటికప్పుడు 400 కోట్ల రూపాయలు సంపాదించే పరపతిలేక తాకట్టుకు దిగిందంటేనే - ప్రపంచంలో మనదేశం పేరు, ప్రతిష్టలు ఎంత దిగజారిపోయాయో, ఆర్థికవ్యవస్థ ఎంతగా చితికిపోయిందో అర్థమౌతుంది. అపారమైన ప్రకృతివనరులు, మానవసంపద, ఖనిజనిక్షేపాలు, సాంకేతికపరిజ్ఞానంకలిగినమనం - వాటిని వెలికితీసి పారిశ్రామిక ప్రగతికి వినియోగించుకోలేని అసమర్థులుగా పరిగణింపబడుతున్నాం; దిగుమతులుతప్ప, ఎగుమతులు చేయలేని చేతకానివారిగా ముద్రపడుతున్నాం.

ఢిల్లీలో కూర్చునే కొందరు ఐ. ఎ. ఎస్. అధికారులు మిడిమిడి జ్ఞానంతో రూపొందించే చట్టాల చిక్కులవల్ల మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి సాధించలేకపోతున్నది. విధులు, నిబంధనలు, ఆంక్షలు, పరిమితుల పేరుతో సాగుతూ అర్థి, పారిశ్రామిక ప్రగతిని పీకుగారుస్తున్నారు అధికారులు. వచ్చి, పోయే ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపంవల్ల, ఈ పరిస్థితిలో ఎన్నేళ్ళు గడిచినా మార్పురావడంలేదు. దేశ సంపదలో అత్యధికశాతం అనుభవిస్తున్న టాటా, బిర్లాల వంటి గుత్తపెట్టుబడి పారిశ్రామికసంస్థలు తమ లాభార్జనతప్ప, ఆర్థికవ్యవస్థ పరిపుష్టికి, ఎగుమతుల అభివృద్ధికి ఏమాత్రం కృషిచేయకపోవడంకూడా ఈ దుస్థితికి ఒక కారణమే. రెండువేలకోట్లకు దరిదాపు వ్యాపార టర్నోవర్ చేసే టాటా, బిర్లా, రిలయన్స్, థాపర్, మెక్‌డోవెల్స్ వంటి సంస్థలు ఒక్కొక్కటి ఇరవైకోట్ల విలువైన ఎగుమతులుకూడా చేయలేకపోవడంలోనే దేశంపట్ల వారి నిర్లక్ష్యం వ్యక్తమౌతుంది. మామిడిపండ్లు, చేపలు, రొయ్యలు, గుడ్డలు, వస్త్రాలతో విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరగడం అసాధ్యం. విలువ ఎక్కువైన ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలతో అంతర్జాతీయ వాణిజ్యంచేస్తేతప్ప పరిస్థితి మెరుగుపడదు.

రూపాయి విలువ తగ్గింపుతో, ఐ. ఎం. ఎఫ్. రుణంతో ఎప్పటికప్పుడు సమస్యనుతప్పించుకోవడానికి చూసినందువల్లనే దేశం తాకట్టుకు పోయింది. ప్రపంచ విపణిలో భారతీయ రూపాయి చిత్తుకాగితంక్రింద జమ అవుతున్నది. లాటిన్ అమెరికా, తూర్పుయూరోప్ దేశాలతో సమంగా ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నది. మరికొంతకాలం ఇదేపరిస్థితి కొనసాగితే, భారతదేశంకూడా బ్రెజిల్, మెక్సికోలవలె విశ్వం వాకిటముందు భిక్షగాడివలె నిలబడక తప్పనిపరిస్థితి ఏర్పడుతుంది.

కొత్తగా గద్దెనెక్కనున్న ప్రభుత్వం, ఆత్యంత సంక్షోభ పరిస్థితిలో పడిపోయిన ఆర్థికవ్యవస్థను చక్కదిద్దడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సివుంటుంది. సాంప్రదాయక విధానాలకు తిలోదకాలిచ్చి, ఎగుమతుల అభివృద్ధికి వున్న నిబంధనల ఆటంకాలు పూర్తిగా తొలగించి, చిన్నపరిశ్రమల రంగాన్ని విశేషంగా ప్రోత్సహిస్తేనే దేశానికి ఆర్థికభవిష్యత్తు కనీసం మరొక పది, పదిహేను సంవత్సరాలపాటు ఉదారవిధానమనలంబించకుండే డాలర్ ముందు రూపాయి నిలదొక్కుకోలేదు.

బంగారు తాకట్టుపెట్టే దయనీయపరిస్థితికి మరొకసారి దేశం దిగజారకుండా కాపాడగల్గిన ప్రభుత్వాన్నే ప్రజలు ఎన్నుకోవాలి!

జమీన్‌రైతు

6-6-1941

10 పేజీలు అణా

సత్యాగ్రహ వార్తలు

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వన్నెపల్లి హనుమంతరావుగారు నెల్లూరులో అత్మకూరు బస్టాండువద్ద 4 తేది ఉదయం 7-30 గంటలకు సత్యాగ్రహంచేయగా అరెష్టయిరి.

* * *

శ్రీ వెన్నెలకంటి రామయ్యగారు 2 తేది విడుదలై నెల్లూరు వచ్చిరి. 6 పౌనులు చెల్లించిరి

* * *

శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, శ్రీ పెళకోలు సుబ్బయ్యశెట్టిగార్లుకూడా విడుదలైవచ్చారు. దశరథరామిరెడ్డి గారు 6 పౌన్లు చెల్లాపు

* * *

యాగంటి రామలింగంగారిని నెల్లూరు సబ్‌జైలను డి వదిలేశారు

వి.సి. సుబ్బారెడ్డి పార్కు

సా॥ 7 1/2 గంటలకు లేచియాడవచ్చేవారు రంగనాయకుల తిండి నాళ్ళ ప్రజ లవుతున్నారు ప్రజల త్యంబారు సంకల్పించిన ప్రయోగం మహత్తరంగా జరుగుతున్నది. కాని పార్కులో ఇసుక లేనప్పటికంటే నీడ ముక్కలే జాస్తిగావున్నవి కూర్చోటే అసహ్యంగావున్నది.

మునిసిపాలిటీవారు దానికి ఒక వారి ఏర్పాటుగార్ని గూర్చి ఏమ్య... ...

—వర్తమానశీల

50 ఏళ్ల క్రితం ఈ వారం

సాధిఅయినా, ఇసుక గెలికి కుట్రం చేసి, క్రొత్తకుసుక చేర్చకపోతే అలోటు పూర్తి అవకాశం దాటుస్తుంది.

సూళ్లూరుపేటగారూ

"తాము 20 రోజులుగా సకుటుంబ సంబంధు సమిత్ర సకళత్రసప్రపుత్ర సపరివారంగా వచ్చి మాప్రాణాలమీద కూర్చుంటే తగ్గుతీర్గాల్లం మాతారు ఎట్లా తెలుకోమంటావయ్యా" అని యిద్దరు వ్యక్తులు సుందరరెడ్డి యింటి ముందు బీట్లో తెంగలాపుకుంటుండి

ఇనమడుగు జాతర

గత 20 తేది జరిగిన జాతరలో కలవర రాలతగ్గింది. కారణమేమిటో చాలమంది ఈ హింసా జాతరలో పాల్గొనలేదు. మొక్కుబడి పోతులు కూడా తెగలేదు 36 పోతులు మాత్రమే తెగినవి. అదిగూడాలేకుండా ఏ కాలంలో జాతర జరగదా!

కుడుగంటి రామిరెడ్డి (అహింసా ప్రచారక బ్రహ్మ)

రాకపోకలు

జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు 1 తేది కర్నూలు వెళ్ళిరి తిరిగి 15 తేది వస్తారు.

రేబాల దశయ్య నీంగి వెళ్ళిరి పిదగూడా ఈనెల 16 తేది వస్తారట.

పొన్నలూరు పిరవామిరెడ్డిగారు 16 తేది ఊరినుంచి వస్తారట

గూడూరు యూనియన్ బోర్డు ప్రెసిడెంటు ఎస బోర్డు గౌరవకాని పదవి వర్గమనుకు నీంగి మకాంకు వెళ్ళుచున్నారని తెలియుచున్నది

నక్కకి, నాకలోకానికి పోలికా?

శివ మునిగర మహనీయ మౌన నిరాహార దీక్షను అలనాడి పూజ్య బాపూజీ స్వాతంత్ర సాధనకు నాగించిన పవిత్రమైన సత్యాగ్రహ దీక్షతో పోల్చుకుంటూ నందమూరి తారక రాములవారు తనకు తానే అపరగాంధీగా పరోక్ష పద్ధతిలో పొగడుకన్నారు. విదేశీ సామ్రాజ్య పరిపాలనకు వ్యతిరేకంగా, జాతియందరికి ప్రతినిధిగా, భారత ప్రజల మనోవాంఛకు ప్రతీకగా, ఆత్మత్యాగంగా బాపూజీసాగించిన నిరాహార దీక్షకూ, ట్యాంక్ బండ్‌మీద ఎన్. టి ఆర్ కుంకుమ బొట్టు మాద్యమంతో సాగించిన కరుణారాజకీయపు ఆషాఢభూతి వ్యవహారానికి పోలిక ఏమిటి? పోలిక ఎక్కడ?

రానేంచేసినా ఇదొక సినూత్న రాజకీయ ప్రహసనమైపోతు దని శ్రీ ఎన్. టి ఆర్ అలా చెప్పారు. ఈనాటి పాత్రికేయం కేవలం సెన్సేషనల్ న్యూస్ వ్యాపారమైనందున వార్తాదనకుతూహలాలా పరిభ్రమింపసాగడంకోసూ ఆశ్చర్యం లేదు. కానీ ప్రజలు అందులో ఆంధ్రులు తెలివిలేనివారుకాదు. ఒకవాడు నందమూరివారిని పదవినుంచి తొలగిస్తే, ప్రళయం సృష్టించిన తెలుగు ప్రజలు తెలుగుదేశం నేత ప్రాణాలు తీసుకుటానని మౌన ప్రదర్శన చేసినా పట్టించుకోలేదు. ట్యాంక్‌బండ్ వంటి రద్దీస్థలంలో మూగిన వారంతా గజ్జనమేనని లోకం భ్రమిస్తుందనుకున్న ఎన్. టి ఆర్ గారికి చివరికి అశాభంగమే మిగిలింది. బ్రహ్మర్షి విశ్వామిత్ర తర్వాత ఈ వ్రతం రెండో ప్లాప్ శ్రీ నందమూరి.

నెల్లూరు —ఎసెస్కాంత్

బంద్‌లను నిషేధించండి

పెత్తనం వేస్తున్న ఆందోళనా పద్ధతంతో రాష్ట్రంలో, బంద్‌లు ప్రథమస్థానం వహిస్తున్నాయి. బంద్ కర్త్కలను గమనించండి. ప్రభుత్వ ఆస్తులను ఎవరో వకాయిదారిపిగాలా స్తూ విధ్వంస, దహనకాండలూ, దౌర్జన్యాలతూ దిగుతున్నారు. బంద్‌లపేర ఈనాడు ఏ వర్గమూ

జమీన్‌రైతు

మనస్ఫూర్తిగా, సానుభూతితో బంద్‌లో పాల్గొనడంలేదు. రౌడీమూకల దౌర్జన్యకర దమనకాండకు భయపడి మాత్రమే దుకాణాలు మూస్తున్నారు ప్రభుత్వ కార్యాలయాలను బంద్ నిర్వాహకులు బలవంతంగా మూయిస్తున్నారు. వ్యాధి

—కొరవ 7 పేజీలో

ఇక నేమున్నది? అంతా చీకటి!

'రసిక్'

తుపాకీ ఒరిగెన్, అంతా చీకటి!
హింసోన్మాదం, తీవ్రవాదం పరాకాష్ఠ చేరుకొన్నవేళ
ఇక నేమున్నది? అంతా చీకటి!!

* * *

గోముఖవ్యాఘ్రం వయ్యారంగాతో విసిరిన
క్రూరమైన పేలుడు గిరి
కోటి విద్యుల్లతా ప్రభలు మెరసి
ప్రజలమధ్యనే, ప్రజలు చూస్తుండగానే, ప్రజాస్వామ్య వెన్నెల్లో
ప్రజల సహకారం అర్థించ వచ్చిన
ఓ మహానాయకుడ్ని, ఓ విశ్వకళ్యాణవాది
ఓ శాంతికాముకుడ్ని, ఓ మేరునగశిఖరంలాంటివాడ్ని
నామరూపాలు లేకుండా చేశాయి
ముక్కలు ముక్కలుచేసి, మాడిన ఆ ముక్కల్ని
దిక్కుకొకటిగా పంచిపెట్టాయి!!
అలా పంచబడిన ఆ ముక్కల్లో
దివంగత నాయకమణి ''రాజీవ్''ని దేహశకలాలతోపాటు
చేరిపోతున్నాయి, కనగల్గినవారికి కన్పిస్తున్నాయి,
దిక్కుమాలినవైపోయిన మనదేశం తాలూకు
వర్తమానదైన్యం, భవితవ్యశూన్యం!!

* * *

ఈ దేశమెటు వెళుతోంది!
ఈ హింస ఎన్నాళ్ళు కొనసాగుతుంది?
ఆకాశంనుండి, కంటుని శిరస్సునుండి, హిమాద్రినుండి
అలా అలా అలా పరుగులుతీస్తూ
పాతాళాన్నందుకొన్న ''వివేకభ్రష్ట గంగావతరణ
సంపాతముఖ'' జ్ఞప్తికి రావడంలేదూ
ఈ మనదేశం పడుతున్నపాట్లు చూస్తూవుంటే!

* * *

ఏళ్ళతరబడి మన దినపత్రికల ముఖపత్రికల్లో
ఏమిటి మనం చూస్తున్నది?
ఒక్కొరాష్ట్రంలో, ఒక్కొపట్నంలో, ఎందరెందరమాయకులు
ఉన్మత్తవ హింసాతీవ్రతకు బలౌతున్నారో, ఆ వివరాలేగదూ —
ఆ ట్రాజెడీకి ఇది పతాకసన్నివేశంలా భావించవచ్చునా?
లేదు, మనదేశపు ట్రాజెడీకి పతాకసన్నివేశాలేగాని
ఇతర సన్నివేశాలూ, ముగింపూ అసలుండవా!?
ఏ మహామేధావిని, ఏ మహాకవిని, ఏ మహర్షిని అడిగేది?

* * *

నలుబదేళ్ళక్రితం ''ధీరశాంతుడై''న ఓ మహాత్ముడ్ని,
ఏడేళ్ళక్రితం ''ధీరోదాత్త''యైన ఓ మహితాత్మను,
ఇప్పుడిరీతిగా ''ధీరలలితుడై''న ఓ మంజులాత్ముడ్ని
హింసోన్మాదానికెరచేసి కోల్పోయిన మనదేశం
''ధీర''యా, ''అధీర''యా, ''ధీరాధీర''యా?

* * *

''ఏమంటున్నారూ''
రవివిగదా ఓదార్పు నీ జాతిని;
ప్రశ్నలు గుప్పించి వారి నుక్కిరిబిక్కిరి చేయకు''
''ప్రశ్నలు గుప్పించడం మానుకోమంటే, ఊరుకుంటాను;
ఓదార్చడమా, ముందే చెప్పానుగదా!
కటిక చీకటిలో వున్నవాణ్ణి, కన్నులున్న కబోదిని!
'కానివానిచూతగాని కాననివాడు కద గుణింగి...' అన్నారుగా
రానిద్దాం పదండి శేషయాత్రను. ★

లోకమే శోకమై...

సి. నారాయణరావు

లోకమే
శోకమై....
పరితపించె నీవేళ
జగమే
స్థాణువై...
స్తంభించె నీవేళ
ఇది
జనతకు సంక్షోభ
మానవతకు పరీక్ష
వర్తమాన రాజకీయం
నరహంతల వేదిక
రాజీవుని హత్యోదంతం
రాక్షసజాతికి వేడుక
రక్తసిక్తమైంది ధరిత్రి
రక్కసిమూకం స్వైర విహారంతో!
దిక్కు శల్యమైంది నీతి
మృగజనారణ్య పైశాచికత్వంతో!
విశ్వప్రేమను పంచిపెట్టిన
మానవతామూర్తి
ఏనూత్న దశాబ్దపు వేకువకోసం
కలలుకన్న రాజీవుని మూర్తి
ఇక లేదంటే ఎలా నమ్మగలం?
ఎవడుచేసిన దీనేరం
పట్టపగలే ప్రజాస్వామ్యవ్యవస్థపై
'హత్యా'చార ఘోరం
ఇది జాతిభవితవ్యాన్ని కూల్చేసే వైనం
నేస్తం —
రాజీవుని భౌతిక నిష్క్రమణం
గుండెగుండెలో ఆయన స్మృతుల
ద్విగుణీకృతం
కోటిజనాల హృదయాలసైతం
ప్రతిధ్వని ఆయన అనవరతం

★

సురభి నరసింహం

ఎంత ఘోరము! ఎంత క్రూరము!

—కొరవ 8 పేజిలో

సాహితీ తపస్వి చదలవాడ

* డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి *

[అచంచల సాహిత్యసేవ, నిరంతర గాయత్రీ వుపాసన దినచర్యలుగాగలిగిన పుణ్యజీవి 86 నిండు వసంతాలుగడిపి 31 లేది దివంగతులైన సందర్భంలో వారి సాహితీ కృషినిగూర్చిన వ్యాసం ఇది. —సం.]

ఈ తరంలో నెల్లూరునగరంలో వ్రేళ్ళమీద లెక్కపెట్టదగిన మహాపండితుల్లో చదలవాడ జయరామశాస్త్రిగారు ఒకరు. ఈ తరానికి చివరివారుకూడా వీరేనేమో. వీరు విద్వత్కవి వరేణ్యులుగా, సర్వతోముఖ ప్రజ్ఞాశాలిగా, సారస్వత ఉపాసకులుగా, ఉద్దండ పండిత ప్రకాండులుగా గణుతికెక్కారు. శ్రోత్రియవాతావరణంలో పెరిగినా వారి విశాల దృక్పథం అనుశీలింపదగింది. ఋష్యాశ్రమధర్మాలు వీరియందు దాగివున్నాయి. శాస్త్రవైదుష్యంతో ఆధ్యాత్మిక జగత్తును ప్రత్యక్షం చేసుకొన్న ధీశాలి. తనకల్లే శారదా పీఠంగా, నిరంతర సాహిత్య తపస్వే జీవిత పరమార్థంగా భావించిన మహామనీషి ధారణాశక్తి శాస్త్రిగారికి ఉగ్గుపాలతో వచ్చినవరం. వారి కలమా ప్రవంతిలో పురాణాలు, ఇతిహాసాలు, లక్షణగ్రంథాలు, శాస్త్రగ్రంథాలు, కథానికలు వివిధ స్వరూప స్వభావములై పొంగి పొర్లాయి. ఆ వాగ్దేవతవరివస్యలో శాస్త్రిగారి హృదయ వీణాతంత్రులు

కీ. శే. చదలవాడ జయరామశాస్త్రి

స్పందించసాగాయి. నిరంతర గాయత్రీ ఉపాసన, అచంచల సాహిత్యసేవ వీరి దినచర్యలు. అట్టి పుణ్యపురుషులు 31-5-1991 న నెల్లూరులో దివంగతులైనారు. సహస్రాధిక మాసోపజీవితులై 86 వసంతాలజీవితంలో సాహితీసేద్యంలో వారు స్పృశించని సాహిత్యమంటూ లేదంటే అతిశయోక్తికాదు.

శాస్త్రిగారు గురువుల వద్ద తర్క, వేదాంత, వ్యాకరణ జ్యోతిష్య మంత్రశాస్త్రాలు మరియు నాటకాంత సాహిత్యం అధ్యయనంచేసారు. రాజరాజేశ్వరి ఉపాసకులు. 1925 నుండి 1926 వరకు శ్రీశ్రీశ్రీ కంచిస్వామివారివద్ద శిష్యరికంచేసి ప్రస్థానత్రయం ఉపదేశంపొందారు. 1926 లో మెట్రిక్యులేషన్, 1928 లో మద్రాసు యూనివర్శిటీ విద్వాన్ పట్టాపొందారు. 1940-44 సంవత్సరములలో మద్రాసులో తెలుగు పండితులుగా పనిచేసారు. 1944-50లో వి.ఆర్. హైస్కూలులోను, 1950-69 వరకు కస్తూరిదేవి గర్ల్స్ హైస్కూలులోనూ తెలుగు పండితులుగా పనిచేసి పదవీ విరమణ చేసారు. 1958 నుండి శాస్త్రిగారు దేవస్థానము తరఫున తిరుమలలో హిందూమత ఉపన్యాసాలు ఇచ్చేవారు. తంజావూరు, మధుర, రామేశ్వరాలయాలలో రామాయణం పురాణంగా చెప్పేవారు. అన్నవరంలో నవరాత్రులలో

—కొరవ 8 పేజిలో

ప్రియురాలిని చంపి, తానూ విషం త్రాగాడు!

ఇందుకూరుపేట మండలం కుడితిపాళెం గ్రామంలో తలారి వెంకమ్మ (18) అనే యువతిని అదే గ్రామానికి చెందిన ముక్కెరం బాబు అనే యువకుడు దారుణంగా పొడిచిచంపాడు. వీరిద్దరూ ప్రేమికులట. ఇద్దరిమధ్య ఏదో విభేదాలొచ్చినట్లున్నాయి. అదిమనసులోపెట్టుకొని తల్లితో కలిసి, ఇంటిముందు మంచంపై పండుకొని వుండిన వెంకమ్మను అర్ధరాత్రి దాటిన తర్వాత కత్తితో దారుణంగా పొడిచి చంపాడట. దానితోపాటే, తానూ ఎండ్రిన్ త్రాగి అక్కడికక్కడే చనిపోయాడు. వెంకమ్మ 10 తరగతి పాసై, అక్షరదీపం పథకంలో వాలంటీర్‌గా పనిచేస్తున్నదట.

పోలీసులు ఇద్దరి శవాలనూ పోస్ట్‌మార్టం చేయించారు.

హరిజన విద్యార్థులకు వరం- స్పెషల్ క్లాసుల ప్రయోగం!

పేద హరిజన, గిరిజన విద్యార్థులకోసం కలెక్టర్ శ్రీ కె. రాజా ప్రారంభించిన స్పెషల్ క్లాసుల ప్రయోగం అద్భుత ఫలితాలు సాధించింది. శ్రీ రాజా నెల్లూరుకు రాగానే 10 తరగతి పరీక్షల్లో హరిజన, గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం అతి తక్కువగా వుండడం గమనించి, వారిలో విద్యాభివృద్ధి పెంచడానికి పలుమార్గాలన్వేషించారు. దీనిపై ఒక అధ్యయనంజరిపితే, సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో నివసించే విద్యార్థులే 10 తరగతిలో అత్యధికంగా ఫెయిలౌతున్నట్లుతేలింది దానితోఆయన, హాస్టల్ వార్డన్లు, మాస్టర్లను పిలిపించి ఎన్నో సమావేశాలుజరిపారు హాస్టళ్ళున్న గ్రామాల్లో నివసించే అయ్యవార్లను ఉత్తేజపరచి హాస్టల్ విద్యార్థులకు స్పెషల్‌క్లాసులు నిర్వహించేందుకు సమాయత్తంచేశారు.

1989-90 విద్యాసంవత్సరంలో కొద్ది గ్రామాలలో ఈ ప్రత్యేక తరగతులు నడిచాయి. అప్పటికే సగం విద్యాసంవత్సరం పూర్తయినా, ఆ ఏడాది పరీక్షల్లో

జిల్లావార్తలు

హరిజన విద్యార్థుల ఉత్తీర్ణతాశాతం 50 కి పెరిగింది. ఈ ప్రోత్సాహంతో కలెక్టర్ గారు 48 కేంద్రాలలో స్పెషల్ క్లాసులు నిర్వహించారు ఈ ఏడాది జిల్లాలో పరీక్షకు హాజరైన విద్యార్థులలో 60 శాతం మంది ఉత్తీర్ణులైనారు. జిల్లా సగటు ఉత్తీర్ణతాశాతం 48 మాత్రమే. కొన్ని కేంద్రాలలో 90 శాతం మంది విద్యార్థులు 10 తరగతి పాసైనారట.

ఈ క్లాసుల్లో విద్యార్థులకు ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు సబ్జక్టులలో స్థానికటీచర్లు ట్యూషన్ చెప్తారు. వారంవారం పరీక్షలు నిర్వహిస్తారు. దీనివల్ల విద్యార్థులలో చదువుపట్ల ఆసక్తి పెరగడంతోపాటు, పరీక్షలంటే భయమూ తొలగిపోతున్నది. పరీక్షలలో ఉత్తీర్ణతాశాతం పెరగడానికి కారణమదే! ఈ విద్యాసంవత్సరంలో ఇటువంటి స్పెషల్ క్లాసుల సంఖ్యను మరింత పెంచాలని ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వానికి అదనపుఖర్చులేకుండా, విద్యాపరంగా కలెక్టర్ శ్రీ రాజా చేసిన ప్రయోగం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం బాగుంటుంది. ★

వెంకటగిరి అంగన్‌వాడీల అవినీతి!

సరైన పౌష్టికాహారం, సక్రమమైన ఆలనాపాలనాలేని నిరుపేద పసిపిల్లల సంక్షేమంకోసం ప్రభుత్వం నడుపుతున్న అంగన్‌వాడీలు, అధికారుల అవినీతితో అధ్వాన్నమైపోతున్నాయి. వెంకటగిరి ప్రాంతంలోని అంగన్‌వాడీల విషయమై కొందరు కార్యకర్తలు చెప్పిన వివరాలు వింటే, చిత్తశుద్ధిలేని నిర్వాహకులవల్ల సంక్షేమ పథకాలు ఎంత నిర్వీర్యమైపోతాయో అర్థమౌతుంది. ఈ ప్రాంతంలో 188 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిలో పనిచేసే కార్యకర్తలకు నెలకు రు 275 గౌరవభృతి ఇస్తారు, అయితే ప్రాజెక్టు ఆఫీసర్‌గావున్న అధికారిణి కార్యకర్తలందరికివ్వాల్సిన జీతంలో కొంత కోత పెడ్తున్నదట. ఆ దేమని అడిగేధైర్యం ఎవ్వరికీలేదు అడిగితే సెంటర్‌ను పీకి పారేసే ప్రమాదముంది ఉద్యోగం వూడిపోతుంది.

—తరువాయి 10 పేజీలో

చినుకు వానకే చిందరవందర- ఇంజనీర్లకు సిగ్గేయడంలేదా?

చినుకు వాన కురిస్తే చిందరవందరైపోతున్నది సింహపురి పౌరజీవనం. మధ్యల్లో నీళ్ళుచూస్తేరాలు.. టౌన్‌లోని ప్రతి డ్రైనేజీ కాలువా ఒక వరదగోదావరిగా మారిపోతున్నది. ప్రతిరోడ్డూ ఒక మురుగుకాలువగా రూపాంతరంచెందుతున్నది రాష్ట్రంలోని మరేనగరమూ ఇంత దరిద్రంగా వుండదని నమ్మకంగా చెప్పవచ్చు.

4 తేది రాత్రి, 5 తేది పగలు కురిసిన వానకు నెల్లూరు టవున్‌లో పౌరజీవితం స్తంభించిన తీరుచూస్తే - మనం నాగరిక ప్రపంచంలో బ్రతుకుతున్నామని చెప్పుకోడానికి సిగ్గుపడాల్సిందే. ఆ రెండురోజులు ఎవరైనా కొత్తవారు నెల్లూరునుచూసివుంటే

సింహపురి

పెన్నానది వరదకు నెల్లూరు మునిగిపోయిందనుకుంటారేమో, వాన నీళ్ళకు టౌనంతా చెరువౌతుందని ఊహించను కూడాలేరు. అది వర్ణించనియ్యే బీభత్సం, కూడాకాదు. వాన మొదలైన గంటకే, ఆత్మకూరు బస్టాండు సౌత్ స్టేషన్ బ్రిడ్జి రెండూ జలమయమైపోయాయి. నిలువులోతు నీళ్ళునిల్చాయి. విజయమహల్ రైల్వేక్రాసింగ్‌వద్ద వందలాది వాహనాలు నిల్చిపోవడంతో, ఆ గేటు తెరవడం మానుకున్నారు. దానితో ఎక్కడి ట్రాఫిక్ అక్కడే స్తంభించిపోయింది. రైలుకట్టకు తూర్పు, పడమరగావున్న టౌనుకు సంబంధాలు తెగిపోయాయి. మద్రాసు-విజయవాడ నేషనల్ హైవే ట్రాఫిక్ జామ్ అయిపోయింది.

ఇంకొకవిశేషం, టౌనులో ప్రతిరోడ్డులోనూ నీళ్ళే ట్రంకురోడ్డులో మూడడుగుల లోతున నీళ్ళుపారాయి. పొగతోట, గాంధీనగర్, కస్తూరిదేవినగర్‌లలో ప్రతి వీధిలోనూ జలప్రళయమే. ఇళ్ళలోకినీళ్ళు వచ్చేసరికి, ఆ రెండు రోజులూ మంచాల మీద కాపురాలు చేశారు. రామన సినీ కాంప్లెక్సు నుంచి సోమశేఖరపురం రోడ్డు పొడుగునా నీళ్ళే లారీలు కూడా నిల్చిపోయాయి. వాహన్‌పేట నెల్లూరుచెరువును తలపించింది. సందుల్లో, గొందుల్లో సైకిలువాలు పొంగి సైకిళ్ళు సైతం తిరగలేకపోయాయి. అప్రకటిత బంద్ జరుగుతున్నట్లు వుండింది వాతావరణం పైగా కటిక చీకటి. కరెంటుకూడా వానకు భయపడి సెలవు పెట్టేసింది, ఇళ్ళలో నుంచి కాళ్ళు బయట పెట్టలేక, ఇళ్ళలో వుండి [illegible] అల్లాడిపోయారు జనం.

ఎందువల్ల ఈ దుస్థితి, ఏటేటా జరిగేకొద్దీ నెల్లూరుటౌన్ ఎందుకింత అధ్వాన్న స్థితికి దిగజారిపోతున్నది? ఎక్కడుంది ఈ లోపం? ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి ఎప్పుడో బ్రిటిషు కాలంలో కట్టింది. ఎంత పెద్దవానకురిసినా, వరదలుపొంగినా ఆ బ్రిడ్జి కింద నీళ్ళు నిల్చేవికావు. వచ్చిన నీళ్ళు వచ్చినట్లే వెళ్ళిపోయేవి ట్రాఫిక్ నిరాటంకంగా సాగిపోయేవి అయితే ఆ బ్రిడ్జి వెడల్పుచేసినప్పటినుంచి, చినుకు వానపడితే, అటా

—తరువాయి 10 పేజీలో

నెల్లూరు కబుర్లు
విహంగ్మకుడు

భారీ వర్షం

1990 మేలో పెనుతుఫాను వాతావరణం, బయటపడి 6, 7 తేదీల్లో మంచివర్షం కురిసింది. ఈ సారి జూన్ నెలలో తుఫాను పూ పేరే లేదు; ఒకుకుగూడా పడలేదు. కాని రోహిణీ కార్తె పోతూపోతూ జూన్ 4, 5 తేదుల లో ఉరుములతో వర్షం కుమ్మరించి వేసవి తాపాన్ని తగ్గించింది. దాదాపు ఏడెనిమిది పదున్ల వర్షం కురిసినా, ఈరోజు (శుక్రవారం) జిల్లాపైలో ఎండ తరాటా తీసుకుంటున్నది. రేపు (8 తేది) మృగశిర కార్తె పెనుతున్నది; క్రమంగా చల్లబడుతుందో, మరోసారి ఎండ తవప్రతాపం ప్రదర్శిస్తుందో చూడాలి!

మెట్ట ప్రాంతాల్లో సజ్జ, మొక్క వంటి పైర్లు పెట్టుకోవడానికి ఈ వాన అత్యంత ఉపయోగకరం. పొలంమీదవున్న పైర్లకు కూడా ప్రయోజనకారి. నష్టం మాత్రం లేదు. కొన్ని చెరువులకు నీళ్ళు వచ్చాయి, పశువులకు మంచినీటి ఎద్దడి తీరింది.

జిల్లాలో మొలగొలుకు అరుగువేసి కోసి వున్న పైర్లకు నష్టం అదే విధంగా కళ్ళాల్లో వేసిన కుప్పలు జలమయమైపోయాయి. దీనివల్ల గింజరంగుమారి, రైతుకు ధరరాదు; హీనమైనధరకు తెగనమ్మకో వలసివుంటుంది ఈసారి కోవూరు తాలూకాలోని ఐదు మండలాల్లో ఎక్కువని వ్యవసాయ శాఖవారి అభిప్రాయం. కనిగిరి రిజర్వాయరు నిండి పలిదేవి. పైరేరుకు పొంగిప్రవహిస్తున్నందువల్ల దానికి ఇరువైపులుండే రైతులకు నష్టం ఎక్కువగా వున్నట్లుంది.

సాధారణంగా జిల్లాప్రాంతంలో మసూరు వరిలైతే ఎకరాంలో ఎర గా రు సాగు చేస్తారు; ఈ భారీవర్షంవల్ల ఈ విస్తీర్ణం మరో పది పదిహేనువేల ఎకరాలు పెరగ వచ్చునని ఊహ.

కోవూరు తాలూకాలో మసూరు 3,600 ఎకరాంలో వేసివున్న పత్తి ఈ వర్షం వల్ల పూర్తిగా దెబ్బతినిపోతుంది. గెంలు తీసివున్న అరటితోట్లకుకూడా వర్షంవల్ల నష్టమేనట. ఉంటుయా గెంటుయా వత్తి నడకన పనిచేస్తున్న కోవూరు చక్కెర ఫ్యాక్టరీకి నాలుగురోజులు విశ్రాంతి లభించవచ్చు.

కావలి, చుట్టుప్రక్కల గ్రామాలకు త్రాగునీటి సమస్య తీరుతుందని, చెరువులు గుంటలు నిండినందువల్ల పశువులకు ఇబ్బంది లేకుండాపోయిందని, కాని రెండు రాత్రులు కరెంటులేనందువల్ల దోమలు పీకిపెట్టాయని మా విలేఖరి వ్రాస్తున్నాడు.

మొత్తానికి ఈ అకాల అధికవర్షం అన్ని విధాల మేలేనని చెప్పవచ్చు. 4, 5 తేదుల లభించి వర్షపాతం వివరం దిగువ ఇస్తున్నాము.

వెంకటాచలం	270.8	మి. మీ
నాయుడుపేట	266.8	,,
నెల్లూరు	264.2	,,
కోట	261.0	,,
వగదర్తి	260.0	,,
సైదాపురం	236.0	,,
కలిగిరి	233.6	,,
చిల్లకూరు	211.0	,,
చిట్టమూరు	210.0	,,

స్వామిదాసు స్కూలులో స్టేట్ ఫస్ట్ విద్యార్థి

మొన్న జరిగిన 10 తరగతి పరీక్షల్లో, బాలాజీనగర్‌లోని శ్రీ స్వామిదాస్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థి నన్నం హరికిషోర్ సైన్సు సబ్జక్టులో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు హరిజనుడైన ఈ విద్యార్థికి సైన్సులో 98 శాతంమార్కులు లభించాయి, ఈ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్‌లోని సెంట్రల్ సైంటిఫిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు ఆ పిల్లవాడికి 3 వేల రూపాయల నగదు బహుమతినందజేశారు. దానితోపాటుగా జాతీయ పరిశోధనా కేంద్రాలలో ప్రత్యేక శిక్షణకు ఏర్పాట్లు చేశారు.

ఈవిద్యార్థి తండ్రి- శ్రీ నన్నంచంద్రమౌళి, నెల్లూరు ఆర్.టి సి.లో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. తండ్రీ, తనయులకు మా అభినందనలు.

వింజమూరు	206.0	,,
వాకాడు	202.0	,,
కొడవలూరు	200.4	,,
కోవూరు	200.0	,,
పొదలకూరు	197.8	,,
అల్లూరు	197.8	,,
ఇందుకూరుపేట	196.6	,,
బోగోలు	184.0	,,
బుచ్చిరెడ్డిపాళెం	178.5	,,

కావ...పల్లి	173.8	,,
వెంకటగిరి	173.0	,,
జలదంకి	172.3	,,
ఆత్మకూరు	170.0	,,
ముత్తుకూరు	166.0	,,
పెళ్ళకూరు	164.0	,,
ఓజిలి	148.4	,,
కావలి	128.3	,,
సూళ్లూరుపేట	126.2	,,
సీతారామపురం	105.0	,,
వింజవలూరు	93.0	,,
రాపూరు	88.6	,,
తడ	83.0	,,
గూడూరు	74.0	,,
తోటపల్లి గూడూరు	61.0	,,
అనుమసముద్రం పేట	46.8	,,
ఉదయగిరి	37.6	,,
కొండాపురం	14.4	,,

డాక్టర్ శివప్రతాప్‌రెడ్డి

సేవాసక్తిగల వర్ధమాన నేత్ర వైద్యుడు, యువకుడు డాక్టర్ బి శివప్రతాప్‌రెడ్డి కార్నియా గ్రాఫ్టింగ్‌లో (కంటి మార్పు) వున్నతశిక్షణ పొందేందుకు రేపు ఆస్ట్రేలియా బయలుదేరిపోతున్నారు. ఆయన రెండుమాసాలపాటు అడినాయిడ్, సిడ్నీలలో శిక్షణ పొందుతారు.

బహుశా కార్నియా గ్రాఫ్టింగ్ శిక్షణకు విదేశాలకి పోతున్న తొలి నెల్లూరు డాక్టరు శివప్రతాప్‌రెడ్డిగారేనేమో! శివప్రతాప్‌రెడ్డికి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

ఆ యన లేనిసమయంలో ఆ యన క్లినిక్‌లో ఆయన స్నేహితుడైన తిరుపతి డాక్టర్ ఒకరు వుంటారు

లారీ క్రింద యువకుని దుర్మరణం

6 తేది రాత్రి 1.30 సమయంలో టవున్‌హాలు వినాయకుని గుడి వద్ద స్కూటరు వెనుక కూర్చుని వుండిన కె ఆర్ విజయకుమార్ (22) అనేయువకుడు లారీ గుద్దడంతో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మరణించాడు ఆతను ఎలక్ట్రీషియను; అవివాహితుడు. పాపం!

ఆంధ్రాబ్యాంకు జనరల్ మేనేజర్

ఆంధ్రాబ్యాంకు జనరల్ మేనేజర్‌గా శ్రీ గోసల మాలకొండారెడ్డిగారు నియమితులైనారు. బ్యాంకు అధికార యంత్రాంగంలో ప్రతిష్ఠాత్మకమైన పదవి ఇది.

శ్రీ మాలకొండారెడ్డి నెల్లూరీయుడు. కావలితాలూకా గౌరవరం ఆయన స్వగ్రామం కావలి జవహర్ భారతి పూర్వ విద్యార్థి. బ్రాంచి మేనేజర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, తన అసమాన ప్రతిభతో అంచెలంచెలుగా పైకెదుగుతూ జనరల్ మేనేజర్‌స్థాయి సంపాదించాడు. ఆయనకు మా అభినందనలు.

ఆంధ్రాబ్యాంకులో మరొక జనరల్ మేనేజర్ శ్రీ గోపాలకృష్ణయ్య సైతం నెల్లూరీయుడు కావడం విశేషం.

ఓపెన్ యూనివర్సిటీ వేసవి తరగతులు

మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఈ నెల 13 నుండి 16 తేది వరకు ఉదయం 9 నుండి సాయంత్రం 6-30 గంటల వరకు వేసవి తరగతులు నిర్వహించబడును; ఇంగ్లీషు తెలుగు, సైన్సు-టెక్నా

—తరువాయి 7 పేజీలో

○ శుభాకాంక్షలు ○

మా మిత్రుడు, కంటి డాక్టరు

డా॥ బి. శివప్రతాప్‌రెడ్డి, M.S . D.O.

కంటివైద్యంలో (Eye Transplantation) కంటిలో నల్లగుడ్డు మార్పు చేయుటలో అత్యుత్తమ శిక్షణకు 8-6-91 తేది ఆస్ట్రేలియా బయలుదేరిపోవు సందర్భంలో వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ..వారి విదేశయాత్ర విజయవంతమై మన నెల్లూరు ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నాము.

-మిత్రులు.

(6 వ పేజీ తరువాయి)

లకు, పోషక సైన్సు క్లాసులు వరోక్షయు శాలలలో నడుస్తాయనీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నారు.

మరణాలు

సీనియర్ అడ్వకేటు వంగోలు గోపాలకృష్ణయ్య సతీమణి శ్రీమతి సరోజనమ్మ (64) స్వల్ప అస్వస్థతకులోనై 8 తేదీ కన్నుమూసింది. ఆమెకు వలుగురు కుమారులు వున్నారు.

శ్రీమతి సరోజనమ్మ ఆర్. ఎస్. ఆర్. మునిసిపల్ హైస్కూలు టీచరు. ఈ వయస్సులో భరించలేని పరివియోగానికి గురియైన శ్రీ గోపాలకృష్ణయ్యకు మా సంతాపం తెలియజేస్తున్నాము.

• • •

ప్రసిద్ధ కవిపండితుడు, శ్రీ వరలరావు జయరామశాస్త్రి (86) 31 తేది నెల్లూరులో కాలధర్మం చెందారు.

శ్రీ శాస్త్రిగారు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో దీర్ఘకాలం తెలుగు అధ్యాపకుడుగా పనిచేసి రిటైర్ అయ్యారు. శాస్త్రిగారు ఎంత మంచివారో, జీవితంలో మానసికంగా అంత వ్యధాభరితుడు కావలసివచ్చింది. కనకళ్ళముందే సహధర్మచారిణి పోయింది; ఏకైక కుమారుడు గతించారు; ఇదివరే అల్లుడు అకాలమరణం చెందారు. ఆ జీర్ణ శరీరం ఇన్ని ఆఘాతాలను ఎట్లా తట్టుకో గలిగిందోమరి!

శాస్త్రిగారి పవిత్రాత్మకు సర్వేశ్వరుడు శాంతిని ప్రసాదించుగాక!

నీటిమట్టం

మొన్నటి రెండురోజుల వర్షానికి పెన్నకు కొద్దిగా నీళ్ళువచ్చాయి. సంగం ఆనకట్టమీద ఒకఅడుగు నీళ్ళువచ్చాయి. సోమశిల రిజర్వాయరుకు కూడా కొద్దో గొప్పో నీరు వచ్చివుండాలి. వివరాలు అందలేదు.

కనిగిరి రిజర్వాయరు	21.2 అ.
సర్వేపల్లి ,,	11.2 అ.
నెల్లూరు చెరువు	14.5 అ.

జనవాణి

(8 పేజీ తరువాయి)

గ్రస్తులకూ, గర్భిణీస్త్రీలకూ ప్రాణాపాయం కలిగే పరిస్థితులున్నా నిస్సహాయంగా రోగులను తరలించవలసివస్తున్నది. రిక్షాడబ్బులు లేక చాలామంది పేదప్రజలు చనిపోతున్నారు. ఈ ఐనపంతపు బరువును తట్టుకోలేని పేదవారి దుస్థితిని చూసి రిక్షాచార్జీలు అవసరం ఎంతైనా వుంది. పరిశీలించి ధరలను నిర్ణయించాలి. అధికారులు దీనిపై దృష్టి సారించాలి

నెల్లూరు -వి. పట్టాభిరామయ్య.

నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్ లిమిటెడ్, నెల్లూరు.

టెండరు నంబరు 680/E3/91 — 27.5.91 తేది

టెండరు నోటీసు

ఈ దిగువ మార్గములలో పాలు రవాణాచేయుటకు లారీలు, చిన్న వ్యానులుగల యజమానుల నుండి ఒక సంవత్సరమునకు సీల్డువేసిన టెండర్లు కోరబడుచున్నవి

వ సం	పాలు రవాణా రూటుపేరు	వాహనము కెపాసిటి	రోజుకు షుమారు దూరము
1)	నెల్లూరు - గూడూరు	9 టన్నుల లారి	280 కి.మీ.
2)	కావలి.బోగోలు.కావలి	చిన్నవ్యాను	
		ఒకపూట పూర్తి సం॥	80 ,,
		6 మాసములు 2 పూటలు	160 ,,
3)	కుడితిపాలెం-నెల్లూరు	చిన్నవ్యాను	110 ,,
4)	తిరుమూరు-కొండూరు-కోట-వెంకటగిరి రూటు	9 టన్నుల లారి	
		ఒకపూట సంవత్సరము	180 ,,
		6 మాసము 2 పూటలు	330 ,,

1) టెండరు షెడ్యూలు ధర రు. 21-45 చెల్లించి, GMNDC M P Union Ltd. నెల్లూరువారి కార్యాలయమునుండి 10.6.91 తేది మధ్యాహ్నం 1 గంట వరకు పొందవచ్చును సీలువేసిన టెండర్లు అదేరోజు 3 గంటల వరకు స్వీకరించి 4 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

2) ధరావత్తు టెండరులో పాల్గొనువారు లారి రూట్లకు రు. 5000/- చిన్నవ్యాను రూట్లకు రు. 2000/- చొ॥న సెక్యూరిటి డిపాజిట్, GMNDCMP Union Ltd. నెల్లూరువారి పేరుతో డ్రాఫ్టు తీసుకొని టెండరు షెడ్యూలుకు తప్పనిసరిగా జతపర్చవలెను

3) టెండరులో పాల్గొనువారు పూర్తి కండిషను కలిగిన లారీలు వ్యానులు మాత్రమే ఉపయోగించవలెను టెండర్లు ఏ కారణము చూపకనే నిరాకరించుటకు మరియు వాయిదా వేయుటకు, రద్దుచేయుటకు జనరలు మేనేజరు గారికి సర్వహక్కులు గలవు

ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

-డాక్టర్ వి. చినసుబ్బారావు
జనరల్ మేనేజరు

బందరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

O. S. No. 21/74 in E. P. No. 5/89

Between:

శ్రీ వెంకటాచలస్వామివారి దేవస్థానం, గూడూరు
Represented by E. O. — D H R.

And

సమ్మెట అంజయ్య — J. D. R

వేలం ప్రకటన

ఈ నంబరు Epలో డిక్రీదారు క్రింద జెడిఆర్ తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 1-7-91 తేదిన పై కోర్టువారి యెదుట ఉ॥ 10-30 గం॥ లగాయతు వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిష్టారువారి ఇలాకా దేవరపల్లి గ్రామములో జెడిఆర్ కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కల్గినట్టిన్ని ఈ నెంబరు డిక్రీదారు క్రింద జప్తుకాబడిన వేలం కావలసిన స్థిరాస్తి షెడ్యూలు వివరం:

1) R. S. No 87/7 Ac 0.07 Cents 0.028 Hectors Wetland

East: Land of Jogi Venkatachalam, South: Defendant's land, West: Land of Jogi Pitchayya, North: Land of Krovi Radha Krishnamma

D.H.R. Value Rs. 140/- Ameena Value Rs. 350/-

2) R S. No. 110/1 Ac. 0.68 Cents 0 275 Hectors Wetland.

East; Defendants Land, South: Defendants Land, West: Land of Vyasam Kutumba Rao, North: Defendants Land.

DHR Value Rs. 1360/- Ameena Value Rs. 3400/-

3) R S. No. 87/18 Ac. 0.12 Cents 0.049 Hcs: Wet.

East: Land of Kagita Swamulu, South: Land of Garikumukku Mangayya, West; Land of Gubavalli Mariamma, North: Land of Chillimunta Aresu.

DHR Value Rs. 240/- Ameena Value Rs. 600/-

4) R S. No. 110/2 Ac 0.97 Cents 0.398 Hcs. Wet.

East: Land of Sammeta Ranga Rao, South: Defendant's land, West: Defendant's Land, North: Defendant's Land.

DHR Value Rs. 1940/- Ameena Value Rs. 4850/-

5) R.S No. 110/4 Ac. 0 46 Cents 0.186 Hcs. Wet.

East: Land of Sammeta China Nagayya South; Manikonda sita Ravamma, West: Defendants Land and land of Sammeta Ranga Rao, North: Lands of Sammeta China Nagayya.

DHR Value Rs. 920/- Ameena Value Rs. 1950/-

6) R. S. No. 11/4 Ac. 1.31 Cents 0 530 Hcs. Wet.

East: Land of Sammete China Nagayya, South Defendant's Land, West: Vyasam Kutumba Rao's Land, North: Land of Sammeta Pitchayya;

DHR Value Rs 2620/- Ameena Value Rs 6550/-

7) R. S. No. 87/6 Ac 0.22 Cents 0.08 Hcs. Wet.

East: Land of Jogi Venkatachalam, South: Land of Chillimunta Aresu West: Land of Jogi Krishnamma, North: Defendant's Land.

DHR Value Rs. 440/- Ameena Value Rs 2100/-

8) R S. No. 83/18 Ac. 0 40 Cents 0 162 Hcs. Wet.

East: Land of Tadepalli Radhakrishnamma, South: Dry Land, West: Land of Jogi, Sakuntala North: Defendants Land.

DHR Value Rs. 800/- Ameena Value Rs. 2000/-

9) R. S. No. 125/2 Ac, 0-25 Cts, 0.101 Hcs. Wet

East: Land of Sammeta Ranga Rao South: Land of Sammeta Nagayya, West: Land of Tadepalli Chandra Sekhara Rao. North: Land of Sammeta Pitchayya.

DHR Value Rs. 500/- Ameena Value Rs 1200/-

10) R. S. No. 126/1 Ac. 0 47 Cts. 0 190 Hcs. Wet.

East: Land of Kondisetty Deshapathi, South: Road, West: Road, North: Temple's Land.

DHR Value Rs 940/- Ameena Value Rs. 2350/-

Note: 1 to 10 items total Ac. 4.95 Cts 2.019 Hcs.

పమిడిముక్కల సూర్యనారాయణ
Advocate for D.H.R.

In the court of the District Judge, Nellore

I A No. 454 of 1991

O. P. No. 122 of 1990

In the matter of the Estate of the deceased Veluru Kondaiah resident of Venkateswara puram, Nellore Town

Veluru Raja Venkata madhusudhana Rao being minor represented by the natural father and guardian and next friend Veluru Venkateswara Rao

-Petitioner

... ప్రకటన ...

పై పిటీషనులో వేలూరు కొండయ్యకు రావలసిన మొత్తమును పొందుటకు Succession Certificate Extension కోసమును అర్జీ వచ్చినది. ఆక్షేపణలు తెలుపుటకు 27-6-91 తేది వాయిదా వేయబడినది. ఆ దినం మీకుగాను ఆక్షేపణను తెల్యజేసినయెడల పిటీషను మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా 27-6-91

-వై. వెంకటేశ్వరరెడ్డి
పిటీషనరు తరపు అడ్వొకేటు

నవలాపురంతోట గ్రామపంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా మండలం, నవలాపురంతోట గ్రామపంచాయతీ 1991-92 సంవత్సరమునకు గొర్రెలు మేపుకొను హక్కుకు వేలం వేయుటకు 17-6-91 తేది ఉదయం 10 గంటలకు సీల్డు టెండర్లు కోరడమైనది. టెండరు ధరావత్తు రు 25/- లు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

యం. డి. రెహమాన్
సర్పంచ్

గూడూరు సబ్ కోర్టులో

E. P. No 25/89

O. S. No. 8/83

నెల్లూరు శంకరయ్య -డి. హో.
నెల్లూరు సురాపరెడ్డి -జె. డి. ఆర్.

వేలం ప్రకటన

పై డెక్రీ అమలులో జప్తు చేయబడిన స్థిరాస్తిని 17-6-91 తేది ఉదయం 10 గంటలకు పై కోర్టులో వేలం జరుపబడును. కాన యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: నెల్లూరు జిల్లా కోట మండలం కోట సబ్ రిజిస్ట్రారు ఆఫీసు పరిధిలోని స్థిరాస్తి వివరము పట్టా నం.108 సర్వే నం 491 పూర్తి ఎకరములు 2.98 సెం. ఉమ్మడి ఎకరం 2.00 హద్దులు. తూర్పు: సర్వే నం. 481, 482 ద) సర్వే నం. 481 కాలువ, ప) సర్వే నం. 483, ఉ) సర్వే నం. 479.

డి హో. విలువ రు. 40000/- అమలు విలువ రు. 60000/-

వే.ం తేది 17-6-91

-యం. చక్రధరరావు
డి హో అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

పి. వి.

అరితేరినోడు అలివంత కాంగ్రెసు
పాలనమును పార్టీ యేలుటకు
అర్హతున్నవాడు అయిదేళ్ళ పైబడి
తెలుగువాడ మీకు తెలుసు పి. వి.

బహుభాషా ప్రవీణ
ఆంధ్ర ప్రదేశ్ పి. జె. పి.
కాంగ్రెస్ పార్టీ పెద్దల ప్రశంస
యేర్పాటు యెదిరెవరికి వాగ్గతి
పి. వి., వాడు యిప్పుడు పెద్ద ప్రోల్లా!

రామారావు

కల్ల రామారావు కాషాయవస్త్రధారి
తిండిమానుకొని మెదలకుంటె
వచ్చినాక ఎవరు సాధించేదేముంది
ఎంటియారు మాటకంట నేను.

లాభములేమంది లాభోసి ఆలించు
కొరతనంది దబ్బు మరుగునుండి
కోట్లు, కోట్లు ఎందుకొరకు రు అల్లాళ
మరుమూడు ప్రజలు నవ్వుతారు.

నీదు ఎత్తుగడలు నీ రాజకీయాలు
తెలియనోడు ఎవడు తెలుగునాట
దీక్షమానుకొని వెగిర లాభకరాము
ఎవరు దిక్కుమొక్కు ఎత్తుబడిరి!

చంద్రబాబునాయుడు

కాలుమవ్వలావు కాంగ్రెసుపార్టీపై
పారబట్టులావు పత్రికల్లో
మానవునిగా నిన్ను మలచింది కాంగ్రెసు
మియ్యబట్టులావు దురదనోడు.

కమండలము

ఆ కమండలమ్ము అందున్న రాస్యాన్ని
బయటకెడితె చంద్రబాబునాయుడు
కాశీబుల్లపైన కళ్ళు ప్రక్షేపిస్తావు
దేనికంట తెలిసి తెలియకంట.

ఎన్టీరామరావును ఎందుగ్గా పోలీసు
వద్ద అనుప్రతిపాలుజేస్తె
అ రథస్తుమేకా అనేకవిధి వ
కావాలంటె నీకు కలుదనేస్త.

వెంకయ్యనాయుడు

ఎక్కడ కాంగ్రెసుపార్టీ
ఎక్కడ బి జె. పి. వుంది ఎందుకేడ
ఎక్కువ ఆశకుపోక
దిక్కులు, ప్రోల్లమ్ము

వెన్నవరెడి నాయుడు.

లోకమే శోకమై

(4వ పేజీ తరువాయి)

ఎంతలోపల జరిగిపోయెను,
కార్యశీలుడిని కాశిరత్నము
శీలిని రాజీను చావులమ్ముగ,
మానవత్వము మంటకలయగ,
దానవత్వము తాండవించగ,
ధర్మదేవత తల్లడిల్లగ,
ధరణి అనులిటు పరితపించగ
ఎంతసొమ్ముయు, ఎంతకాంతుడు,
ఎన్నికల్లమేడ జరిపేకను,
ఆర్తి నాయకమణిని దురుదలు
అమానుషమ్ముగ హత్యజేసిరి
చిన్నవయసున వన్నెలెక్కిన
దివ్యలావమె మాయమాయెను,
అమరమూర్తి రాజీవగాంధీ!
అందుకొనుమా! నీరాజనమ్మిదె!
చేయుంచాదు!

ఈ దావుణహత్య దేశం
కలుపోకలేని కళంకం
ఇది జాతినేతృత్వం మాపుకోలేని
మచ్చ
ఇది పదవుల ఏనేపనిసైనా
వెనుకాడని నైచ్యం
ఇది నీచనీతిల ముఠాకక్షహింసల
ప్రతిబింబం!
పునీతమైన పుణ్యభూమి ధన్యజీవి
రాజీవగాంధి
నీ రాజనీతిజ్ఞతకు జోహార్లు రాజీవరత్నం
నీ సేవానిరతి మరవి భరతజాతి
మనలేదుగాంధీ
అందుకే అర్పించుచున్నాను
అశ్రుతర్పణం మీకు!

చదలవాడ

(4 వ పేజీ తరువాయి)

నాగిరెడ్డి ధర్మయ్య

సీ కోట్లగాంచి ధనం కూడబెట్టగవచ్చు
పాలింపగవచ్చు నవనెల్ల
ఎంతమాపుల నీదు ఎగ్గ్రాజ రాగొచ్చు
ని. గిరిపరవచ్చు నెదురులేక
అలయమంగెన్నొ అంగంగ గట్టొచ్చు
కులగొట్టగవచ్చు కులము మరము
నిసుటోలు నాయకు డిలలేని లేదయ్య
పాపిష్ఠియ్యేలో భరతజాతి
అజేయ నిమ్ము మడపలేము ఏనాటికీ మేము
మమ్ము ప్రోతు విడువ మానరనుత
రమ్మనునుని వునుర రాజీవ వునసలాం
భరతమాత పుత్ర భవ్యచరిత.

★

కె. నారాయణరెడ్డి

జాతిసేవకే అంకితమైన రాజీవుని అకాలత
రాననణమిలో ఎల్లె ఇల్లె పోయింది
దేశసమగ్రత ప్రాణమెడ్డిన సదాశయం
రాజకీయాలకైతె అణగారిపోయింది!
కేవసమైక్యత కాపాడ ఎన్నెందుకో
నాడే ప్రధానిందిరమ్మను పోకెడితిగా
బలిగొన్నారు!
జాతి విచ్ఛిన్నకర శోధులు
నివారించాలన్నందుకే
నేడు రాజీవును రాక్షసంగా రక్తాన్ని

పీఠాగవతం పురాణంగా చెప్పేవారు.

ఇక వీరి సాహిత్యజీవితం పరిశీలిస్తే సుమారు నలభై గ్రంథములకుపైగా రచనచేశారు. అందు సుమారు ముప్పదు గ్రంథములువరకే ముద్రణకు నోచుకొన్నాయి. వీరి రచనలో ఉత్తమస్థానాన్ని ఆక్రమించింది శ్రీమద్భాగవత టీకాతాత్పర్యాలు వ్యాస భాగవతమ్మరమును పాశర కోణానికి అందింది ఐహికాముష్మిక విజ్ఞాన సౌరోఢ్యకం గావించారు. పండితులకు కూడా కొరకరాని కొయ్యగా తయారై నేటికీని నిఘంటువులలోకెక్కని పదాలు గల నారదనోముని ఉత్తర హరివంశానికి టీకా తాత్పర్యాలు ప్రాయడం అసాధారణమైన విషయం. జాని వైదుష్యానికి ఈ గ్రంథం నిదర్శనం. వీరి రచనలలో పీఠికలు, అనువాదాలు, వ్యాఖ్యానాలు శతసాహిత్యం ప్రముఖస్థానం ఆక్రమించాయి. కవితలో భావశిల్పం, భావసౌందర్యం, భావస్పైర్యం త్రివేణిలా పెనవేయబడ్డాయి. వీరి గణపతిశతకం కమనీయ కవితాలంకారాలతో శారదాదేవిని మనసారా సేవించి కవులలో కవులకే దిక్కుడ్డ అనే

గొప్పగుణం వీరిక్షేత్రులలోవర్ణిస్తున్నాయి మరియూ వీరి సూర్యశతకాన్ని అనువాదం జేసి మయూరునివలె సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందారు రేకాం వెట్టావిరామరెడ్డిగారి స్మృత్యంకముగా తిక్కన దేశ్యపద ప్రయోగాలతో విక్రమసింహపురి రామాయణం రచించారు. గాయత్రీ రామాయణంలో గాయత్రీ వుట్టుపూర్వోత్తరాలు వివరించారు. శాలర హృదయాలలో నైతిక ఆధ్యాత్మిక బీజాల నెలకొల్పడానికి గోమహిమాను ధర్మమనే గ్రంథం వెలయించారు శ్రీమద్భాగవత భూమిక అనే గ్రంథం అష్టాదశపురాణ, ఉప పురాణ స్వరూప వివరణ చేసింది. శాంకర దర్శనమనే గ్రంథంలో శంకరులవారి అద్వైతతత్త్వాన్ని వ్యవహార భాషలో వ్రాశారు. శంకరులవారి సౌందర్యలహరికి చక్కని వ్యాఖ్యానం వ్రాస్తూ ఆధ్యాత్మిక ప్రగతిపట్ల వారికి వుండే అభిరుచిని వివరించారు. మానవతకు సర్వాహింసలు శాంతయావిగుణాలు ముఖ్యమనే విషయం వీరి అ ధ్యాత్మిక గ్రంథాలు వెలువరిస్తాయి. భార్యలకు సతీయోగం, పుత్రయోగం, జామాత్య (అల్లుడు) వియోగం కలిగినప్పటికీ గాయత్రీ ఉపాసనాబలమైన మానసిక స్థైర్యంతో సాహితీ ఉపాసనయే తమకు పరమార్థముగా భావించిన శ్రీ జయరామ శాస్త్రిగారికి సాహిత్యలోకం ఎంతో ఋణపడివుంది. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. ★

పంచాంగం

మృగశిర కార్తె

8 తేది శనివారం మృగశిర కార్తె ప్రారంభము.

ముహూర్తములు

14 తేది శుక్రవారం పగలు 1-18 గంటలకు కన్యాలగ్నమున వ్యాపారారంభ వివాహములకు—

శుక్రవారం రాత్రి 1-06 గంటలకు మీనలగ్నమున వివాహములకు ముహూర్తములు.

వారా తిథులు

నిజ వైశాఖ బహుళ-

8 శని ఏకాదశి రా 2-15 గం. వ.
9 ఆది ద్వాదశి రా 12-43 „
10 సోమ త్రయోదశి రా 10-50 „
11 మంగళ చతుర్దశి రా 8-45 „
12 బుధ అమావాస్య రా 6-25 „
జ్యేష్ఠ శుద్ధ-
13 గురు పాడ్యమి సా 4-00 „
14 శుక్ర విదియ ప 1-50 „

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

THE FOOD CORPORATION OF INDIA
District Office, NELLORE-1

No. S & C/12 (1)/91-Stg Dated 1-6-91

TENDER NOTICE

For and on behalf of the Food Corporation of India, District Manager, Nellore invites sealed tenders for purchase of Raw Paddy husk produced at the Modern Rice Mill, FCI, Nellore for a period of 3 (three) months.

Tender form (not transferable) along with the terms and conditions can be had from the District Manager, FCI, Nellore, on payment of Rs. 26-95 on all working days from 10-00 A. M. to 4 P. M. upto 11-6 91. Completed tenders should reach District Manager, FCI, Nellore. before 3-00 PM on 12-6-91 and the same will be opened at 3-30 PM on the same day at District Office, Brindavanam, Nellore-1 in the presence of tenderers present.

Tenders should be accompanied by an Earnest Money Deposit of Rs. 5,000/- (Rupees five thousand only) in the form of a crossed D D, issued on the State Bank of India or any Schedule Bank in favour of District Manager, F C I Nellore. EMD in the form of cash will not be accepted. Tenders without EMD and conditional tenders are liable to be rejected. The successful tenderer shall furnish the Security Deposit of Rs. 10,000/- (Rupees ten thousand only) within a week of acceptance of the tender in one lump-sum.

DISTRICT MANAGER

పరమశివుడే ప్రత్యక్షమై ఎదుటనిల్చిన పారవశ్యం!

హిమాలయాల్లో సాహసయాత్ర (5)

ఆడిటర్ దశరథరామరెడ్డి

మానససరోవరం. అంటే మా ప్రయాణంలో పవిత్రసరోవరం. మధ్యాహ్నం పన్నెండుగంటలకు మానస సరోవరంలో స్నానం పూజచేయడానికి బయలుదేరాం.

స్నానం మహా ఆహ్లాదకరంగా వుంటి పది. మాకు తెలిసినట్లు మేము తెచ్చుకున్న కొబ్బరికాయలుకొట్టి, సాంబ్రాణి కడ్డీలు వెలిగించి హారతియిచ్చి పూజచేసినాము.

మేము వెంటతెచ్చుకున్న క్యానులలో మానస సరోవరపు నీరు నింపుకున్నాము. అవంతా ముగిసేటప్పటికి సాయంత్రం నాలుగుగంటలయింది - తిరిగి మేము బస చేసేచోటికివచ్చి, అక్కడి కాపలావానికి తిరుగుప్రయాణంలో తీసికొనిపోతామని చెప్పి నీళ్ళక్యానులను అప్పజెప్పినాము.

చేరాము. మా విగలాఖ్యంతో కలిసి కొని మా మానస సరోవరయాత్ర విశేషాలవాడికి చెప్పి, వారిద్వారా కైలాస పరిక్రమలో వాటిల్లుకున్న ఇబ్బందుల్ని

మానససరోవరం ఒడ్డున రాత్రి విడిదికి వేసిన టెంట్; దూరంగా కన్పడే రాతి కట్టడం - పాడుపడిన బౌద్ధభిక్షువుల 'గోంపా'

పదిహేడవనాడు కైలాస పరిక్రమ బేస్‌క్యాంప్ వెళ్ళేందుకు బస్‌లో బయలు దేరాము. మధ్యాహ్నం పన్నెండుంపావు బయలుదేరి రెండుగంటలకు దార్చేన్

ఒకరికొకరం తెలుసుకున్నాము వారు వివరించిన విషయాలువిని మా ప్రయాణానికి ఇబ్బందులులేకుండా ఏర్పాటు చేసుకున్నాము. దార్చేన్ విడిదికూడా ధర్మ

మాదిరిగనే వర్షిణిపట్టుతో కట్టిన వసతి గృహం. పరుపులే దుప్పట్లు, కప్పుకునే వానికి మంచి రజాయిలూ వుండినవి. మా అవసరపు ఏర్పాట్లుచేసికొనేందుకు రెండు స్టౌలు వుండినవి. మా సహాయంకొరకు ఒక వాచ్‌మెన్, మరొక సహాయకుడూ వుండినాడు.

సాయంత్రం నాలుగుగంటలకు "రండి -చూడండి" అనే కేకలు వినిపించాయి. వెళ్ళి చూసేసరికి అత్యంత అద్భుతమూ, మహత్తర సౌందర్య విలసితమూ అయిన కైలాస శిఖర దర్శనమే అది!

మంచుతో కప్పబడిన కైలాస పర్వతము వెండికిరీటమువలె నేత్రానందదాయకంగా వుండినది.

ఆ శిఖరము లింగాకారంలో దక్షిణ ముఖముగలిగియుండినది. ఒక పెద్ద శివుని ముఖము, త్రినేత్రము, మెడ భుజములు, ఒకచేతిలో త్రిశూల దండము మెడలో రుద్రాక్షలు ఉండినట్లుగా కనుపించినది. ఏదో ఒక గొప్పశక్తి అచ్చటకూర్చొని తపస్సుచేస్తున్నట్లు తోచినది. అకనమీయ దృశ్యము తిలకించినపుడు ఒడలు రోమాంచితమై పులకించినది. అనిర్వచనీయ పారవశ్యం హృదయమంతటినీ క్రమ్ముకొన్నది.

పొగ మంచు ఆవరించని సమయంలో మాత్రమే ఆ దివ్యసౌందర్యశిఖరం కనిపించును. తక్కినవేళలో కనిపించదు. మా భాగ్యవశమున ఆ దినము, తర్వాతిదినము కూడా వాతావరణము బాగుండినది. కైలాస పర్వతశిఖరము మాటిమాటికి కనిపించి కనువిందుచేసినది. ఒద్దీ అనువయిన సమయంలో మానస సరోవరంవద్ద జరుపుకున్నవిధముగనే ఆ శిఖరాభిముఖముగా కూర్చొని పూజలు చేసుకొన్నాము. ఇదంతా ముగిసేసరికి సాయంత్రం ఏడు గంటలయింది. ఆ తర్వాత భోంచేసి తిని పడుకొన్నాము.

మేము మకాంచేసిన దార్చేన్ శివశిఖరమునకు దక్షిణభాగములో మధ్యలో వుంటుంది. మరుసటిదినం ప్రయాణంలో మా సామానులను మోసుకరావడానికి ఒక్కొక్కరికి ఒక్కొక్క 'యాక్' చొప్పున ఇచ్చేరు. ఇవి సామానులు మోయడానికే తప్ప ఎక్కి ప్రయాణించడానికి పనికిరావు. అయినా మాలో కొందరు నడవలేక వాటిమీదఎక్కి ప్రయాణిస్తే, కొందరు కాలినడకన బయల్దేరినారు. మేమున్నచోటినుండి పడమరగా కొంతదూరమువెళ్ళి అచ్చటినుండి ఉత్తరం నడిచినాము. అంతవరకు శివముఖ దర్శనం చేయగలిగాము. ఉత్తరం నుండి తూర్పువెళ్ళేప్పుడు మేము శివముఖశిఖరమునకు వెనుకభాగాన నడుస్తుండినాము. అప్పుడు శివుని వీపువలె దృశ్యమానమయింది. అభాగముబర్డగావుండి అందు లింగా పార్వతి, వినాయకుడు, కుమారస్వామి వున్నట్లు ద్యోతకమైనది. ఇది చూడదగ్గ దృశ్యం. మనోఫలకంపైముద్ర వేసే దృశ్యం. ప్రయాసాత్మకమైన యాత్రను ఒక చిరస్మరణీయ స్మృతిగా మార్చే దృశ్యం.

శిఖరమునకు పడమటవైపున, ఉత్తరం వైపున మహూడు శిరఖండులవలె వున్న ఎలులు మమ్మల్ని చూస్తూనే రాళ్ళక్రింద

—తరువాత 11 పేజీలో

కలికాలపు స్వార్థాన్ని కళ్లకు కట్టిన కలికాలం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఆమె నొసటి కుంకుమను ఆమె కుమారుడే బలవంతంగా అరచేతితో తుడిచి వేశాడు. ఆమె భర్త బ్రతికేవున్నాడు. అయినా ఆమె విధవరాలుగా లోకానికి కనిపించాలి. ఎందుకంటే ఆమె భర్త బ్రతికి వున్నా లోకందృష్టిలో చచ్చిపోయిన వాడు. ఆమెభర్త బ్రతికివున్నట్లు తెలిసినా, ఆమె నొసట కుంకుమబొట్టు కనిపించినా దనిపోయినట్లు రూఢిపరిచిన ఆమెభర్తకుచెందిన ఇన్సూరెన్సు డబ్బు, ప్రావిడెంటుఫండు డబ్బు ఆకుటుంబానికి దక్కకుండాపోతాయి. ఆమె భర్త తర్వాత ఆమె కుమారునికి సంక్రమించిన ఉద్యోగం ఊడిపోతుంది. దురదృష్టవంతుడైన ఆమెభర్త ఉద్యోగంచేస్తున్న రోజుల్లో సుఖాలకు కాస్తంతంగా దూరంగా వున్న ఆ మధ్యతరగతి కుటుంబం, అతని తర్వాత సుఖశాంతులతో చల్లగావుంది. ఇప్పుడు ఆమెభర్త బ్రతికివున్నట్లు బట్టబయలైతే ఈ సౌకర్యాలన్నీ మాయమవుతాయి. అందుకే మృత్యుముఖంవరకు వెళ్ళి తిరిగివచ్చిన ఆమెభర్త మృత్యువాతబడ్డట్టే మసలుకుంటుండాలి. భర్త బ్రతికివున్నా ఆమె విధవరాలుగా కోడిండాలి. బ్రతికివున్న ఆమెభర్త శ్రాద్ధంపెడుతున్నా ఆ బాధను ఆమె భరించాలి. ఇది ఆమె కుమారుడి ఆశయం. ఒకవిధంగా ఆజ్ఞ.

ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో రూపొందిన "కలికాలం" చిత్రంలో ఒక ముఖ్యమైన సన్నివేశమిది. ఇది కొత్తదనంతో కూడుకున్న అంశం. ఈ అంశం చిత్రానికి మంచికొట్టిచ్చినట్టుంది. కథ వింటుగానే, అందులో మా కుమారుడే తల్లి నొసటి కుంకుమ తుడిచివెయ్యటం, బ్రతికి అజ్ఞాతంలోవున్న తండ్రిని కుటుంబ క్షేమంకోసం చంపివేయటం సమంజసమని కోరటం, ఎక్కడైనా, ఎప్పుడైనా జరుగుతుందా? ఈ కలికాలంలో, కలికాలపు యువకుల స్వార్థంతో ఇలాంటి ఆ మానుష చర్యలు జరుగుతాయని ఈ చిత్ర కథారచయిత శ్రీరామ్, దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సరైన కారణాలు చూపుతూ రుజువుచేశారు. హిందూసాంప్రదాయానికి విరుద్ధమైన ఈ కథాంశం తరచి తరచి ప్రేక్షకులను శోధిస్తుంది. ఈబాధనుంచి ప్రేక్షకులను బయటికీచేందుకు చిత్రం చివరన ఒక సమంజసమైన పనిచేశారు దర్శకుడు. నరరూప రాక్షసుల్లావున్న కొడుకు కోడళ్ళనుంచి ఆ భార్యాభర్తలను దూరంగా పంపేశాడు. ఆమె నొసటి కుంకుమ నిలిపాడు. ఆమెభర్త ఆమె నొసట తనవేలి రక్తంతో బొట్టుపెట్టాడు, తూర్పు ఎర్రబారినట్టయింది. ఆ ముఖ వర్చస్సు. స్వార్థం, అధికారం, అహంకారం, దౌర్జన్యం, దోపిడిలేని కొత్త సూర్యోదయమైంది

—తరువాత 11 పేజీలో

పినాకినీతీరం

(2వ పేజీ కొరవ)

పిల్లికి చేమి ఖర్మ!

శ్రీ రామారావు అన్నట్టిమంది ఇందికి [illegible] లో కమ్యూనిస్టు [illegible] ప్రయాణించారు. రామారావుగారు ఒక పోస్టుతో సులభంగా [illegible] ప్రకాశించిన శ్రీ [illegible] ప్రసాద్ [illegible] అనిపించింది. ఎక్కడ కమ్యూనిస్టుపార్టీ, ఎక్కడ తెలుగుదేశం [illegible] ప్రసాదరావు [illegible] నాయకులెక్కడ. రామారావుగారెక్కడ!

కమ్యూనిస్టులకు ఒక సిద్ధాంతముంది; ఒక విధానముంది; ఒక నీతి నియమముంది; ప్రజాతంత్ర పోరాటాధ్యాయముంది; అన్నిటికిమించి మన పైన సామాన్య ప్రజల సేవాదృక్పథముంది. రామారావుగారిలో వీటిలో ఒక్క లక్షణమైనా వుందా? అటువంటివ్యక్తికి పూర్తిగా నిలవడం దిగజారుడుకాక మరేమిటి? అందువల్లనే వ్యక్తి కీర్తిలేక, రామారావు వంటి వ్యక్తుల గ్లామర్ ఆధారంగా రెండు సీట్లు సంపాదించుకునే అవకాశవాద కమ్యూనిస్టు పార్టీలుగా ప్రజల్లో విలువలేకుండా చేసుకున్నాయి; [illegible] పోయాయి గెల్చినా ఓడినా, సీట్లువచ్చినా రాకపోయినా కమ్యూనిస్టులమీద [illegible] తమ వ్యక్తిత్వాన్ని తాము కాపాడుకొనివుంటే వాటికి గౌరవమూ వుండేది; వారిమాటకు విలువవుండేది, వాటిబలమూ పెరిగివుండేది. [illegible] కమ్యూనిస్టు పార్టీలు [illegible] పోయాయి!

[illegible] బి జె పి ప్రత్యామ్నాయ పార్టీగా [illegible] దావానలంగా పెరుగుతున్న ఇటువంటి పార్టీలలో [illegible] కమ్యూనిస్టు [illegible] కంటే క్రమంగా నామరూపాలు లేకుండా పోరాదా!

అవినీతి

(6వ పేజీ కొరవ)

ఈ కక్కుర్తివల్ల, ఆ అధికారులు గ్రామాల్లో తిరిగి అంగన్‌వాడీలను పర్యవేక్షించలేక పోతున్నట్లున్నారు. కార్యకర్తలను అదుపులో పెట్టలేకపోతున్నట్లున్నారు. ఫలితంగా, ముప్పాతికభాగం అంగన్‌వాడీలు కాగితాలమీద మాత్రమే పనిచేస్తున్నాయి.

వెంకటగిరి ఏరియాలో అమలు జరుగుతున్న అనియత విద్యాకేంద్రాల పరిస్థితి ఇంతే అధ్వాన్నంగావుంది. ఈ కేంద్రాల కార్యకర్తలకు ఇచ్చేదే రు 105 లు జీతం. అందులో ప్రతినెలా రు 10 లు పట్టుకొంటున్నారట పాతికశాతం కేంద్రాలు కూడా పనిచేయడంలేదని కార్యకర్తలే చెపుతున్నారు.

కలెక్టర్‌గారు ఒకసారి జిల్లాలో అమలు జరుగుతున్న ఈ రెండు పథకాలపైన సమగ్ర పర్యవేక్షణ జరిపించి, అధికారులను దారిలో పెట్టడం అవసరం.

అసమ్మతి కుంపటి

(మొదటిపేజీ కొరవ)

సందేహంలోపడింది. అధిష్ఠానం [illegible] రాష్ట్ర [illegible] కాపాడే [illegible] ఢిల్లీకి లేదు. ముఖ్యమంత్రుల వ్యక్తిత్వంపైన, వ్యక్తిగత బలంపైన, సమర్థతపైన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు నడవాల్సి వుంటుంది. ఢిల్లీలో కూర్చుని రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను అదుపుచేసేరోజులు గతించిపోయే [illegible] ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి జాగరూకతగా వ్యవహరించవలసి వుంటుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ గెల్చి, అధికారంలోకి రాగలిగే మెజారిటీ సంపాదిస్తే, దక్షిణాది ముఖ్యమంత్రిగా ఆయన ఎంతో కీలకపాత్ర వహించాల్సివుంటుంది. ప్రధాని పదవికి పోటీలోవున్న శరద్‌పవార్, ఎన్. డి. తివారి, అర్జునసింగ్‌లు ముగ్గురితో వ్యక్తిగత సంబంధాలు, సాన్నిహిత్యం వుండడం జనార్దనరెడ్డిని ఇరకాటంలోపెట్టే సమస్య.

ఎన్ టి రామారావు నడిపిన నిరాహార దీక్ష నాటకాన్ని సమర్థవంతంగా త్రిప్పికొట్టిన ముఖ్యమంత్రి, పార్టీలోతలెత్తుతున్న అసమ్మతిని సైతం ప్రతిఘటించగలడని ఆశిద్దాం! ★

సింహపురి

(5 పేజీ కొరవ)

మడుగుగామారిపోతున్నది. బి టెక్ లు, ఎంటెక్‌లు చదివి, వేలకువేలు జీతాలు తీసుకొనే ఆర్ అండ్ బి ఇంజనీర్ల అసమర్థ నిర్వాకమిది. అష్టరాల్ ఒక అండర్ బ్రిడ్జిని సక్రమంగా నిర్మించలేని ఈ ప్రబుద్ధులకు ఈ ఉద్యోగాలెందుకో? ఈ [illegible]

[illegible] నెల్లూరు పౌరులు నానాయాతనలు పడవలసివస్తుంది.

మోచర్ల జయంతి

స్వర్గీయ మోచర్ల రామకృష్ణయ్య 87 జయంతిసభ 30 తేదీ సాయంత్రం టౌన్ హాల్ రీడింగ్ రూంలో, వర్ధమాన సమాజ ధ్వర్యాన జరిగింది. శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావుగారు, రామకృష్ణయ్య కవిత్వంలోని మాధుర్యాన్ని శ్రోతలకు చవిచూపించారు. 'అమర గౌరవం', 'అమృత కలశం' అనే రెండు గ్రంథాలను పరామర్శించారు శ్రీ కామేశ్వరరావు. ఆయన్ను ఆడిటర్ శ్రీ దుగ్గిరెడ్డి రమణయ్య దుశ్శాలువాతోను స్మారక నిధితోను సన్మానించారు. శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి సభా మామూలుగా స్వాగత వందనాలాచరించారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభకు సభికుడుగా హాజరై, ఆసాంతం ఉపన్యాసాలు విన్నారు.

హైదరాబాదుకు కొత్తరైలు

తిరుపతినుంచి నెల్లూరు మీదుగా సికింద్రాబాదుకు నడిచే కొత్తరైలు ఒకదానిని జూలై 2 తేదీనుంచి ప్రవేశపెడుతున్నారు. ఇందులో నెల్లూరు ప్రయాణీకులకు [illegible] 64 [illegible] కేటాయిస్తున్నారు.

హైదరాబాద్ [illegible] ఈ రైలును [illegible] చూడాలి!

స్వామిదాసు కాలేజికి జె కె రెడ్డి విరాళం

[illegible] నగర్‌లో [illegible] కుల కోసం ఒంది ఇంగ్లీషు మీడియం స్కూలు నడుపుతూ, పిల్లలు తక్కువైనా ఫీజులుమాత్రం నూటికి నూరు శాతంగా [illegible] విద్యాభిమాని శ్రీ బి. స్వామిదాస్, ఇప్పుడదే ప్రాంగణంలో [illegible] ఒక జూనియర్ కాలేజీ ప్రారంభిస్తున్నారు. నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ జె కె రెడ్డి ఈ స్కూలుకు 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు.

స్వామిదాస్ గారికి విరాళం అవసరం వుందా?

ఉచిత ఉపనయనాలు

నెల్లూరు బ్రాహ్మణసంఘం [illegible] ఉస్మాన్‌సాహెబ్‌పేటలో 60 మంది పేద బ్రాహ్మణ పిల్లలకు ఉచిత ఉపనయనాలు నిర్వహించింది. శ్రీ మాచవోలు రాజశేఖర [illegible] పుణ్యకార్యం జరిపించారు. అదే సందర్భంలో బ్రహ్మశ్రీ శ్రీ విశ్వనాథ శ్రౌతులుగారిని సత్కరించారు. ★

పెండ్లిండ్లు

నెల్లూరు పది వరకోటవాలయంలో ... వరపుకారాని సేవాసక్తుడు, సహృదయ మిత్రుడు శ్రీ శ. వెంకటరావు కుమారుడు నాగేశ్వరరావు ఎం. ఏ; కోవూరుకు చెందిన శ్రీ కొణ్ణా సుబ్బారావు కుమార్తె మాధవీలత బి. కాం. వరిణయం మే 25 తేది కొవ్వూరులోని అర్జునైశ్య కళ్యాణ మండపంలో జరిగింది.

• • •

నెల్లూరు-శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థాన పాలకవర్గ అధ్యక్షుడు, ధాన్యం వ్యాపారి, బి. పి. నాయకుడు శ్రీ మంకు వెంకటేశ్వర్లు కుమారుడు, ఇంజనీరింగు పట్టభద్రుడు శ్రీనివాసులు; బెంగుళూరు—శ్రీ సి. కుప్పుస్వామి కుమార్తె సుజాత వివాహం మే 28 తేది బెంగుళూరు హోటల్ అశోకలో జరగ్గా, వెంకటేశ్వర్లు 28 తేది రాత్రి నెల్లూరు వ ప్పం ఏ రి ఆదెయ్య నాయుడు గెస్ట్‌హౌస్‌లో రిసెప్షన్ అనే విందు ఇచ్చారు.

• • •

దగదర్తి మండల అభివృద్ధి అధికారి శ్రీ కె. గోపాల్ కుమార్తె సునీత; రిట్రైర్డ్ ఎ. పి. టి. ఒ. శ్రీ అళహరి రమణయ్య కుమారుడు సుధాకరరావు వివాహం మే 24 తేది నెల్లూరు—శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది.

• • •

నెల్లూరు కిసాన్‌నగర్-శ్రీ వరిదిరెడ్డి గోపాలరెడ్డి కుమార్తె; అంబే కోవూరు విత్తుడు శ్రీ మెుకల గోపాలకృష్ణారెడ్డి బొహ్మ. బి. సుజాత బి. ఎ.; సర్వేపల్లి-శ్రీ కనుపూరు బుజ్జిరెడ్డి కుమారుడు సురేంద్రరెడ్డి బి. ఎస్‌సి., బి. ఇ. డి. (బి. ఎల్.) వరిణయం మే 24 తేది నెల్లూరు విజయమహల్‌లో జరిగింది.

• • •

రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ టి. వి. నారాయణ కుమారుడు, అడ్వొకేటు వెంకట శ్రీనివాసరావు బి కాం., బి.ఎల్.; నెల్లూరు ఎస్బీ ఐయ్యోగియుడు శ్రీ ఆర్. ఎల్. రావు కుమార్తె సునీత (బి.ఎస్‌సి.) వివాహం మే 24 తేది నెల్లూరు శ్రీ రామన కళ్యాణమండపంలో జరిగింది.

• • •

పూర్వాశ్రమంలో మైకామైనరు, ప్రస్తుతం కవ్యాటార్కరు, సవ్యే పలుకుగాగలిగిన సౌమ్యుడు నెల్లూరీయుడు శ్రీ కోటురెడ్డి దశరథరామరెడ్డి తనయ లలిత; బుచ్చి-శ్రీ యరటపల్లి పెదలురెడ్డి కుమారుడు, అంటే వి పోస్ట్ లో ఉంజనీరుగా వుండి, ప్రస్తుతం పారిశ్రామికవేత్తగా హైదరాబాదులో స్థిరపడిన శ్రీ సంతోష్‌కుమార్ రెడ్డి సోదరుని కుమారుడు, వెంకటశివకుమార్ వివాహం మే 30 తేది నెల్లూరు ఇందిరా భవనలో జరిగింది.

• • •

రైసుమిల్లరు, మృదుస్వభావి, సంస్కారవంతుడు శ్రీ రావి మోహనరావు చౌదరి కావమరతి, అంటే శ్రీ పుట్టగుంట అప్పారావు కుమారుడు శివప్రసాద్; శ్రీ రావి వెంకయ్యనాయుడు కుమార్తె శ్రీలక్ష్మి కళ్యాణం శ్రీ రామన కళ్యాణ మండపంలో జూన్ 1 తేది జరిగింది.

శ్రీ మోహనచౌదరి తెలుగుదేశీయుడే; అయినా పెళ్లికి హాజరైన అతిథులను చూస్తే మాత్రం అఖిలపక్ష పెద్దిరమావేశంగా గోచరించింది. మోహనచౌదరి స్నేహ బాంధవ్యం పార్టీరహితంగా తీతమైనదన్న మాట!

• • •

కాలిఫోర్నియాలో (అమెరికా) వుంటున్న కదిరినాయుడుపల్లి స్వగ్రామస్తుడు, నిగర్వి నిరాడంబరుడు, అమెరికా రైతు పాలకుడు డాక్టర్ రామిరెడ్డి ఓబులరెడ్డి సోదరుడు అమెరికాలోనే వున్న డాక్టర్ కేశవరెడ్డి; అనంతపురం-శ్రీ గౌతమి బలరామరెడ్డి తనయ డాక్టర్ అనుపమ వరిణయం జూన్ 1 తేది నెల్లూరు ఇందిరాభవనలో జరిగింది.

• • •

జిల్లా రెవిన్యూ అధికారిగా సర్వప్రియత్వంతో రిటైరైన శ్రీ పి. కృష్ణరావు పుత్రుడు డాక్టర్ శ్రీనివాస్ ఎం. బి., బి. ఎస్.; తూర్పుగోదావరిజిల్లా మల్లికపురం— డాక్టర్ పి శేషావలం పుత్రిక విజయలక్ష్మి బి ఏ వివాహం జూన్ 3 తేది పదు ఇంట జరిగింది. 4 తేది రాత్రి కృష్ణరావుగారు నెల్లూరులో విందు చేశారు.

• • •

నెల్లూరు బృందావనం. జ్యోతి ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని శ్రీ మర్రాం అంజిరెడ్డి కుమార్తె జ్యోతి; నెల్లూరు-శ్రీ బల్లం వెంకటకృష్ణారెడ్డి కుమారుడు లక్ష్మీరమణ్ వివాహం మే 16 తేది టవున్ హాలులో జరిగింది.

• • •

శ్రీ అనంతబొల్ల సత్యనారాయణ కుమార్తె మాధవీలత; కావలి-శ్రీ మహంకాళి కామేశ్వరశర్మ కుమారుడు ఎం. వి. ఎస్. రవికుమార్ వివాహం మే 19 తేది కావలి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణమండపంలో జరిగింది.

• • •

తలమంచి-శ్రీ వేగూరు వసంత కుమార్ కుమార్తె రాధిక; మద్రాసు-శ్రీ వెలినేని చిన్నరమణయ్య నాయుడు కుమారుడు వెంకునాయుడు వివాహం మే 24 తేది మద్రాసులో జరిగింది.

• • •

నెల్లూరు-శ్రీ వేగూరు పవన్‌కుమార్ కుమారుడు, నెల్లూరుపాలెం - వుల్లాహం ముందు వయసుకనపడని రిటైర్డ్ టీచరు, ఒడిదుడుకులులేని కాంత స్వభావి శ్రీ పంచేటి లక్ష్మీనరసయ్య మనుమడు, బి. టెక్. పట్టభద్రుడు సునీల్‌కుమార్; ఒంగోలు-శ్రీ దేవరాల వెంకటేశ్వరరావు కుమార్తె శశికళ (బి. ఎస్‌సి) వివాహం మే 24 తేది ఒంగోలు శ్రీ వెంకటేశ్వర సిల్వర్ ప్యాలెస్‌లో జరిగింది.

• • •

ఉదయగిరి తాలూకా నుండి నెల్లూరు వచ్చి స్వయంకృషితో అదృష్టం అంటే నిలదొక్కుకున్న సిన్సియర్ శ్రీ యనమల పుల్లారెడ్డి కుమారుడు బాలిరెడ్డి; నెల్లూరు-శ్రీ బుర్లా సుందరరామిరెడ్డి కుమార్తె మణి వివాహం మే 24 తేది నెల్లూరు విజయలక్ష్మి థియేటర్‌లో జరిగింది.

• • •

కోడూరు-శ్రీ వేచ్చపాలెం ప్రభాకరరెడ్డి కుమారుడు గిరీష్‌బాబురెడ్డి; మునుసూరు పేటపాలెం-శ్రీ మునుకూరు రమణారెడ్డి కుమార్తె కామాక్షమ్మ వివాహం మే 26 తేది నెల్లూరు విజయమహల్‌లో జరిగింది.

హైదరాబాదు శ్రీ బృందావనంహోటల్ మేనేజరు, సౌమ్యుడైన శ్రీ నాపూరు రామా కృష్ణమ్మ సోదరుడు వాసు; నెల్లూరు-శ్రీ రాగం ... కుమార్తె యామిని వివాహం మే 30 తేది నెల్లూరు టి. వి. ఎస్. కళ్యాణమండపంలో జరిగింది.

• • •

వెంకటగిరి-శ్రీ కొడవలూరు కోటేశ్వరరావు కుమారుడు నారాయణరావు; మద్రాసు-పెళ్లూరు అరెయ్యనాయుడు కుమార్తె లక్ష్మి వివాహం జూన్ 2 తేది గూడూరు దువ్వూరు నారాయణరెడ్డి కమ్యూనిటీహాలులో జరిగింది.

• • •

బుచ్చి-శ్రీ నెల్లూరు వెంకటశేషారెడ్డి కుమార్తె లత; సింగపేట-శ్రీ గంధవరపు గోపాలరెడ్డి కుమారుడు రవీంద్రరెడ్డి వివాహం జూన్ 2 తేది బుచ్చి గీతా టాకీస్‌లో జరిగింది. ★

చిత్రసమీక్ష
(9 వ పేజీ తరువాత)

ఆ భార్యాభర్తల జీవితంలో. చిత్రం ముగింపు బాగుంది.

జయసుధ, అమెరికా నిర్మాత సుధాకర్ నిర్మించిన చిత్రమిది. ఒక మధ్యతరగతి కుటుంబాన్ని ఆధారంచేసుకొని కథ నడుస్తుంది. భర్తవుండగానే భార్య నొసటి కుంకుమను అమె కుమారుడే తన స్వార్థంతో బలవంతంగా తుడిచి వెయ్యటం, తన కుటుంబ క్షేమంకోసం తండ్రిని వచ్చి పొమ్మని కుమారుడు బలవంత పెట్టడం, ఈ అంతా అంతటా తప్ప మిగతాకథంతా మామూలుగా సాగుతుంది.

జానకి (జయసుధ) చంద్రశేఖరం (చంద్రమోహన్) భార్య భర్తలు వీరికి ఒక కూతురు, అనంద్ (సాయికుమార్) అనే కొడుకు, మనవలిద్దరు వున్నారు. కూతురు పెళ్లిచేస్తున్నట్టు వుంటుంది. అనంద్ నిరుద్యోగి. చంద్రశేఖర్ తండ్రి (వేలు) రిటైర్డు ఉద్యోగి, చంద్రశేఖర్ ఒక ఫ్యాక్టరీలో కార్మికుడు. పెద్దకుటుంబాన్ని నెట్టలేక అప్పులపాలవుతాడు. అతను ప్రయాణిస్తున్న రైలు ప్రమాదానికి గురవుతుంది, అతను చని పోయాడని అందరూ భావిస్తారు. అతని ఉద్యోగాన్ని అనంద్‌కు ఇస్తారు. అతని ఇన్సూరెన్సు డబ్బువస్తుంది. ప్రావిడెంటు ఫండువస్తుంది. అతనిమీద జాలితో అతను చేసిన అప్పులు కొంతమంది స్నేహితులు మాఫీచేసుకుంటారు. అతను పోయిన తర్వాత కుటుంబం బాగుపడుతుంది. కాని అతను బ్రతికి తిరిగివస్తాడు. ఇక్కడి నుంచి కొడుకు, కూతుళ్ళస్వార్థం ప్రారంభమై తల్లినొసటి కుంకుమ తుడిచేవరకు వచ్చి, చివరకు సుఖాంతమవుతుంది.

ఈనాటి యువతీ యువకులు తల్లి దండ్రులను ఎంత నిర్లక్ష్యంగా చూస్తున్నారో, తక్కువగా చూపటడం. డబ్బు సంపాదించలేనివ్యక్తి కుటుంబంలో ఎంత తూలనవుతాడోకూడా బాగా చూపటడింది. సన్నివేశాలు కొన్ని తమాషాగానాగి నవ్విస్తాయి. కలికాలం మహిమకు మహా నాయకులు బలవుతారన్న సత్యాన్నిచెప్తూ ఇటీవల జరిగిన రాజీవ్‌గాంధీ హత్యను ఆయన అంతిమయాత్రను చూపారు.

నటీనటులంతా బాగా నటించారు. టి. మధు మాటలు బాగున్నాయి. సీతారామ శాస్త్రి పాటలు బాగలేవు. ఒకే కుటుంబం మీద కథ సాగడంతో కొంత విసుగని పిస్తుంది. ★

కైలాస యాత్ర
(9 వ పేజీ తరువాత)

కన్నాంలోకిపడి గెత్తిపోయాయి మూడు జతలైనా. మీ వదిలి మాకోసం ఏర్పాటు చేసిన దండిన బెంటును తడుకన్నాము పద్దెనిమిదవదినం ప్రయాణం. ఆ గింది ఆ బెంటులో అవాంతం పడుకున్నాము అచాత్రి హిందినవుండా అలాగ ఎట్లా ఏగిపోయిందో! —(సశేషం)

—జనరల్ నోటీసు—

నెల్లూరు జిల్లా కన్సూమర్
రిడ్రెసల్ ఫోరం-నెల్లూరు
I. A. 203/91 C. D. 665/91
ఇప్పగుంట రామిరెడ్డి మరియు 14 మంది
—పిటిషనర్లు
Vs
1) స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, రిప్రజెంటెడ్ బై డిస్ట్రిక్టు కలెక్టరు, నెల్లూరు.
2) సూపరింటెండింగ్ ఇంజనీరు, సోమశిల ప్రాజెక్టు, నెల్లూరు. మరిముగ్గురు.
-రెస్పాండెంట్లు
కావలి గ్రామ ప్రజలకు
—జనరల్ నోటీసు—

పై నెంబరు దావాలో కావలి గ్రామ ప్రజల తరఫున పిటిషనర్లు వాది స్థానము లో యున్నందు కావలి ప్రజలను రెప్రజెంటు చేస్తూ దావాలు జరిపించుటకు గాను కోర్టువారిని పర్మిషన్ కోరి పిటిషన్ పెట్టియున్నందుకు, సదరు పిటిషన్ 22-6-1991 తేదికి వాయిదా వేయబడి వున్నది. కనుక ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల ఆ దినం పై కోర్టులో హాజరయి తెల్పుకొనవచ్చును.

—ఇప్పగుంట రామిరెడ్డి,
పిటిషనరు-కావలి.

Edited, Printed & Published by N. Rajendra Prasad at the Zamin Ryot Press-Nellore.